ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ గురువారం 25-04-2024 సంపుటి: 17 సంచిక: 45 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

రాయబరేలిలో ప్రియాంక దిగితే... వరుణ్‌ను రెడీచేసిన బిజెపి అధిష్టానం

లక్నో,ఏప్రిల్24: ఉత్తరప్రదేశ్‌లోని హై ప్రొ÷ల్ సీట్లలో ఒకటైన రాయ్‌బరేలీ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయాన్ని అటు కాంగ్రెస్ గానీ, ఇటు బీజేపీగానీ ఇంకా వెల్లడించలేదు. అయితే ప్రియాంక గాంధీ రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రియాంకకు పోటీగా నెహ్రూ-గాంధీ కుటుంబానికి మిగతా 2లో..

సుప్రీం దెబ్బతో దిగివచ్చిన పతంజలి

క్షమాపణలు కోరుతూ భారీ ప్రకటనలు

న్యూఢిల్లీ,ఏప్రిల్24: పతంజలి ప్రకటనల వివాదంలో సుప్రీం ఆదేశాలతో దిగివచ్చింది. భారీ ప్రకటనను ఇచ్చి క్షమాపణలు కోరింది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం మిగతా 2లో..

తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

ఫస్టియర్‌లో 60.01 శాతం ఉత్తీర్ణత

సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత

మళ్లీ బాలికలదే పైచేయి

మే 24నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఏప్రిల్ 25నుంచి మే 2వరకు ఫీజు చెల్లింపు

హైదరాబాద్,ఏప్రిల్24: తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఫస్టియర్‌లో 60.01 శాతం, మిగతా 2లో..

మోడీ, కేసీఆర్ ఇద్దరూ.. తోడుదొంగలు

తెలంగాణను ఢిల్లీలో తాకట్టుపెట్టిన కేసీఆర్

రైతుల ఉసురుపోసుకున్న ప్రధాని మోడీ

వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్‌రోడ్డు

అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తాం

కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

వరంగల్ సభలో సిఎం రేవంత్‌రెడ్డి పిలుపు

దానం గెలుపు ఖాయం..

కేంద్రంలో మంత్రి కూడా ఖాయం

కిషన్‌రెడ్డి గెలిచినా చేసిందేమీ లేదు

హైదరాబాద్‌కు వరదలొస్తే కానరాని మంత్రి

సికింద్రాబాద్ ప్రచారంలో సిఎం రేవంత్ వెల్లడి

హన్మకొండ/హైదరాబాద్,ఏప్రిల్24: ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, కేసీఆర్ తోడు దొంగలని విమర్శించారు. మేడిగడ్డ మేడిపండు అయ్యింది.. సుందిళ్ల సున్నం పెట్టిందని ఆరోపించారు. ప్రధాని మోదీపై హర్యానా రైతులు యుద్ధం ప్రకటించారని రేవంత్ గుర్తుచేశారు. కడియం శ్రీహరిని, కావ్యను కాంగ్రెస్ పార్టీలోకి తానే ఆహ్వానించానని రేవంత్ రెడ్డి సభాముఖంగా ప్రకటించారు. చదువుకున్న కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించానని స్పష్టం చేశారు. హన్మకొండలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్ కు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతోపాటు అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మిస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్ తోపాటు వరంగల్ ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. మడికొండలో మిగతా స్టేట్ రౌండప్ లో

కోమటిరెడ్డికి మంచి భవిష్యత్ ఉంది

సిఎం రేవంత్ వ్యాఖ్యల్లో నిజంఉంది

మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

నల్లగొండ,ఏప్రిల్24: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి భవిష్యత్తులో సీఎం అయ్యే అర్హత ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా అన్నారు. ఆయనకు కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్ ఉందన్నారు. వెంకట్‌రెడ్డికి సీఎం అయ్యే అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు. నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డికి భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయన్నారు. కోమటిరెడ్డిని చూస్తే తనకు అసూయ కలుగుతుందన్నారు. కేంద్రం నుంచి రూ.700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం,రూ. 280 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం ,రూ. 400 కోట్లతో నల్గొండ మున్సిపల్ అభివృద్ధి చేస్తున్నాడన్నారు. అయితే అదే వేదికపై ఉన్న వెంకట్‌రెడ్డి తనపై ఉత్తమ్ చేసిన మిగతా 2లో..

కులగణన హామీపై బిజెపిలో భయం

ఆర్థిక అసమానతలు గుర్తించడానికే సర్వే

కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సతకం దీనిపైనేనని వ్యాఖ్య

ఢిల్లీలో జరిగిన సదస్సులో రాహుల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్24: కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 'సామాజిక-ఆర్థిక సర్వే' హామీపై ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ స్పష్టత ఇచ్చారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుకే సర్వే చేస్తామని తాము చెబుతున్నామని అన్నారు. సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని తాము చెప్పలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మిగతా 12లో..

కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కులను ఎగ్గొట్టారు

మడికొండ సభలో శ్రీధర్ బాబు ఆగ్రహం

హన్మకొండ,ఏప్రిల్24: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్ అయ్యారు. గత పదేళ్లుగా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నడిచాయని.. ఒకరికొకరు సహాయం చేసుకున్నారన్నారు. కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా బీజేపీ తెలంగాణకు మోసం చేసిందని మండిపడ్డారాయన. ఏప్రిల్ 24వ తేదీ బుధవారం సాయంత్రం హన్మకొండ జిల్లా మడికొండలో మిగతా 2లో..

షూరప్పాటున గన్ పేలి డీఎస్పీ మృతి

భద్రాచలం,ఏప్రిల్24: ప్రమాదవశాత్తు తుపాకీ పేలడంతో సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ మృతిచెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్ప 81వ బెటాలియన్‌లో చోటు చేసుకుంది. డీఎస్పీ శేషగిరిరావు కిందపడటంతో గన్ పేలింది. దీంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. బెటాలియన్ సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డీఎస్పీ మృతిచెందారు.

ఇంటర్‌లో ఫెయిల్

ఇద్దరు అమ్మాయిల బలవన్మరణం

హైదరాబాద్,ఏప్రిల్24: తెలంగాణలో ఇంటర్ ఫస్ట్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. అయితే కొంతమంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడుతున్నారు. తాజాగా ఇంటర్ ఫెయిల్ అయినందుకు ఇద్దరు అమ్మాయిలు తనువు చాలించారు. మెదక్ జిల్లా శేరిపల్లిలో ఇంటర్ సెకండియర్ బాలిక మిగతా 12లో..

అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

మిగులు విద్యుత్ ఉండేలా చేసిన ఘనత మాది

రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో

బిఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తేనే కొట్లాడగలుగుతాం

మిర్యాలగూడ సభలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్

బస్సును ఆపి కేసీఆర్‌ను కలిసిన రైతులు

నల్లగొండ,ఏప్రిల్24: తెలంగాణలో అసమర్థులు రాజ్యాన్ని ఏలుతున్నారని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అంటున్నారని.. రైతుల చెప్పులు ఇంకా గట్టిగా ఉంటాయని తాను మంత్రికి చెప్పనన్నారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటలు వచ్చిన కరెంట్ ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మిగులు విద్యుత్ మిగతా 2లో..

కరెంట్, నీళ్లు ఇవ్వలేని దుస్థితి

బిఆర్ఎస్ హయాంలో కరెంట్ కష్టాలులేవు

కేసీఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం

ఒకదానిని మరోటి ఢీకొన్న వాహనాలు

ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం

హైదరాబాద్,ఏప్రిల్24: బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం జరిగింది. ఆయన వాహన శ్రేణిలోని కార్లు ఒకదానిని మరొకటి ఢీకొన్నాయి. ఇలా మొత్తం 8 కార్లకు ప్రమాదం జరిగింది. నల్గొండ జిల్లా మిగతా 12లో..

నేడు తెలంగాణకు అమిత్ షా రాక

సిద్దిపేటలో ప్రచార సభ ఖరారు

నెలాఖరులో ప్రధాని మోడీ పర్యటన

న్యూఢిల్లీ,ఏప్రిల్24: పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణ లో బీజేపీ అగ్రనేతలు రసగా పర్యటించనున్నారు. ఈ క్రమంలో గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా వస్తున్నారు. గురువారం మధ్యహ్నం 12 గంటలకు సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా మిగతా 12లో..

ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి

-ఎట్టకేలకు ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్ అధిష్టానం



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ టికెట్ తెలంగాణ రాష్ట్రంలోనే హాట్ టాపిక్ గా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సీట్ కొరకు ఖమ్మం లోని ముగ్గురు ముఖ్య నేతలు తమవారికి సీటు ఇప్పించడంలో పోటీ పడడం ఇంకా కొందరు సీనియర్ నాయకులు కూడా పోటీకి రావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎవరికి టికెట్ నిర్ణయించాలో అనే విషయాలపై మల్లగుల్లాలు పడుతున్న సందర్భంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి మిగతా 12లో..

సంపాదకీయం

కేసీఆర్ వితండవాదం !

తప్పులెన్ను వారు తమ తప్పులెరగరు..అని శతకకారుడు ఎప్పుడో చెప్పాడు. అది కెసిఆర్ విషయంలో బాగా పనికి వస్తుంది. ఎన్నో తప్పులు చేసినా..కనీసం ఒక్కటయినా ఒప్పుకోవడానికి ఆ మహానుభావుడు సిద్ధంగా లేదు. అందులో ప్రధానమైనదే ఫోన్ ట్యాపింగ్ అంశం. మొత్తానికి ఫోన్ ట్యాపింగ్‌తో తమకు సంబంధం లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కముక్కలో తేల్చేశారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా చేసే పనికి తమకు సంబంధం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సిల్లీ, థర్డ్ క్లాస్ ఆరోపణ. లా అండ్ ఆర్డర్ కాపాడటానికి, ప్రతీప శక్తులను అడ్డుకోవడానికి పలు మార్గాల్లో పోలీసులు సమాచారం సేకరిస్తుం టారు. అందులో ఇంటర్‌సెప్షన్ ఒకటి. అది అధికారికంగా చేస్తారు. 'ఫలానా వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేసినం' అని అధికారులు ముఖ్యమంత్రి కి చెప్పరు. సీఎంకు సంబంధముండదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రికీ రోజూ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ వస్తుంది. దీన్నికూడా రాజకీయం చేయడమంటే దివాళాకోరుతనం ఇంకోటి ఉండదని ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇంతకాలం మౌనంగా ఉంటూ తనపై వచ్చిన ఆరోపణలను ఇలా కొట్టి పడేశారు. అయితే ఇప్పటి వరకు జరిగిన, జరుగుతున్న దర్యాప్తులో అనేక విషయాలు బయట పడుతున్నాయి. వాటి గురించి మాట్లాడ లేదు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగితే మాత్రం తానే సిఎంనని కూడా చెప్పుకున్నారు. నిజానికి ఇలా జరుగుతాయా అన్నది ఆయనకే తెలియాలి. ఆర్థిక దివాళా అన్నది అతిపెద్ద సమస్య. దీనిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ అంటే ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలో వచ్చింది. కేసీఆర్ అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం తెలంగాణలో ఉద్యమ నినాదాలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పాలన సాగించారు. నేనే రాజు,నేనే మంత్రి అనే రీతిలో నియంత పాలన సాగింది. ప్రతిపక్షాలు లేని వ్యవస్థ కావాలని కలలు కన్నారు. ప్రతిపక్షాలను గౌరవించకుండా, వాటిని గుర్తించకుండా పాలన చేశారు. ఏ ఒక్క సందర్భంలోనూ పదేళ్ల కాలంలో ఆయన విపక్షాలతో చర్చించలేదు. సంచలనం కలిగించిన పేపర్ లీకేజీలు, మేడిగడ్డ కుంగుబాటు వంటి సమస్యలను కూడా ఏనాడు చర్చించలేదు. అసెంబ్లీలో చర్చ లేకుండా చేశారు. ఇకపోతే ప్రతిపక్షమే లేకుండా చేయాలని చూసి కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ఎమ్మెల్యేలను గంపగుత్తగా తన మందలో కలుపుకున్నారు. దీనికి తెలంగాణ పునరేకీకరణ అని చెప్పుకొచ్చారు. ఈ పార్టీలకు తెలంగాణలో ఉనికి లేకుండా చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులను కూడా కొనుగోలు చేసి ఆ పార్టీని బలహీనపర్చారు. ఇప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయండి అంటున్న నేతలంతా అప్పుడు నిర్లజ్జగా ఎమ్మెల్యేలను కలుపుకున్నారు. అసెంబ్లీలో ఎవ్వరినీ మాట్లాడనీయకుండా చేశారు. మాట్లాడిన వారిని సస్పెండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేక పాత్ర పోషించిన అన్ని పార్టీల ఎమ్మెల్యేను కూడా దుర్మార్గంగా టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. 2018లో టీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన తరువాత అదే పనిని కొనసాగించారు. తెలంగాణ అంటే టీఆర్ఎస్ అంటే నేనే అనే అహంభావంతో కెసిఆర్ వ్యవహరిం చారు. అందుకే ప్రభుత్వం పడిపోయాకనే జరిగిన అనేక అవతవకలు అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఈ క్రమంలో ఫోటన్ ట్యాపింగ్‌ను తూఛ్.. అన్నంత మాత్రాన అది పోయేది కాదు. నిజాలు నిగ్గు తేలుస్తారు. ఎవరెవరు ఎలా వ్యవహరించారో, ఎంతగా బరితెగించారో తెలుస్తోంది. ప్రభుత్వ యంత్రాంగంలోతనకు నచ్చిన ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఉన్నతాధికారులు.. అంటే చెబితే వినే వారిని ఏళ్లగా ఒకే పదవిలో కొనసాగించారు. పది జిల్లాల తెలంగాణ 33 జిల్లాలు చేసి పరిపాలన చిన్నాభిన్నం చేశారు. ఇలాచేసి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారు. అనవసరంగా కలెక్టరేట్ల నిర్మాణాలకు తగలేశారు. ఇలాంటి సమయాల్లో కూడా విపక్షాలతో చర్చించాలన్న ఇంగితం కెసిఆర్ ప్రద్శించలేదు. ఏకపక్షనిర్ణయాలు, నియంతృత్వం పోకడలు భరించలేనంతగా సాగాయి. ఉద్యమంలో పాల్గొన్న మేధావుల సలహాలు తీసుకోకపోవడం అటుంచి వారిని గడపకూడా తొక్కనీయలేదు. ఏకవ్యక్తి పోకడలతో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. చట్టాలను చుట్టుబండలు చేశాడు. మాట్లాడిన వారిపై కేసులు పెట్టారు. ప్రాజెక్టుల్లో అయితే భారీగా అవినీతి బయటపడింది. రైతులను రోడ్డున పడేశారు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి జులుం చలాయించారు. అయినా వారికి గౌరవంగా దక్కాల్సిన పరిహారం దక్కలేదు. సాగునీటి ప్రాజెక్టులు పనులను పక్కకు పెట్టి మేడిగడ్డ అన్నారు. సుందిళ్ల బ్యారేజిలు కట్టి కాళేశ్వరం రూపొందించారు. కాళేశ్వరం పేరుతో ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి దాదాపు 94 వేల కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఇలా ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులు ఆర్థిక అరాచకత్వానికి అద్దం పడుతున్నది. అడ్డగోలుగా విద్యుత్ వ్యయం, అప్పులు, వడ్డీలు, కాళేశ్వరం ప్రాజెక్టు రూపేణా ప్రభుత్వం మీద ఆర్థిక భారం మోపారు. సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం విషయం లో కేసీఆర్ ఒంటెద్దు పోకడలు అనేక తప్పటడుగులు వేశారు. సిద్దిపేటతోపాటు కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు నీళ్లు వచ్చే విధంగా కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోవడం, సుందిళ్ల వద్ద ప్రాజెక్టులకు బుంగలు పడటం కేసీఆర్ మార్కు పాలనకు అద్దం పడుతోంది. ప్రజాసమస్యల వేదిక ప్రజాగొంతుక అయిన ఇందిరాపార్కు ధర్నాచౌక్ ఎత్తివేసిన ఘనత కూడా కేసీఆర్‌కే చెల్లుతుంది. ఇలా అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డ కెసిఆర్..తప్పులను ఒప్పుకోవడానికి సిద్ధంగా లేరు. ఇంకా నాలుగు నెలల క్రితమే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులపై ఎదురుదాడికి దిగుతున్నారు. వారు ఏమీ చేయడం లేదని రోడ్డెక్కి గోల చేస్తున్నారు. రాజకీయాలను భ్రష్టు పట్టించిన కేసీఆర్‌కు ఇప్పుడు బీఆర్ఎస్ మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది. అయినా తండ్రీ కొడుకులు, అల్లుడు బింకం వదలడం లేదు. కవిత లిక్కర్ కేసు ఉత్తిదే అంటారు. ఫోన్ ట్యాపింగ్ ఉత్తిదే అంటారు. అప్పులు చేసి అభివృద్ధి చేశామంటారు. ఇలా వారు చెప్పినవి నమ్మితే మోసపోయేది ప్రజలే.

కోమటిరెడ్డికి మంచి భవిష్యత్ ఉంది

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలపై స్పందించారు. తనకు ముఖ్యమంత్రి పదవిపై ఆశ లేదన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటారని స్పష్టం చేశారు. తన పట్ల అభిమానంతో ఉత్తమ్ అలా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నల్గొండ లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్ దక్కదని ఉత్తమ్? అన్నారు. బీజేపీ తెలంగాణ కు చేసింది ఏమీ లేదని, వారికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మోడీ నాయకత్వంలో ప్రజలకు అనాయ్యం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురించి మాట్లాడం దండగన్నారు. ఎన్నికల తర్వాత ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకరమన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. ఎస్ఎల్‌బీసీ, డిండి, బీ వెల్లెంలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మిల్లర్లు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కులను ఎగ్గొట్టారు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. దేశంలో ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. . ఉద్యోగాలు ఇవ్వకుండా మోదీ సర్కార్ యువతను మోసం చేసిందన్నారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే బీఆర్ఎస్ భయపడుతోందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే వచ్చేసారి ఎన్నికల్లో పోటీ చేయమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

మీడియాకు కళ్ళుగప్పి తిరుగుతున్న రాజకీయ నాయకులు

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ

మేనేజర్,బ్యూరో, ఇంచార్జీ లు నేతల కోసం పడిగాపులు

సోషల్ మీడియా'' ఫ్రీ'' గ్రూపులు నేతలకు కల్పవృక్షంగా మారింది

సమాజంలో ఫోర్త్ ఎస్టేట్. నాలుగు ఒంటి స్తంభాలుగా మారనుందా

ఉదయం 7 నుంచి రాత్రి 10 వరకు మీడియా సేవలు

మీడియా ను విస్మరిస్తున్న రాజకీయ నాయకులు

నామినేషన్లకు కూడా మీడియాకు పిలుపు నిల్

నిర్వేదంలో పాత్రికేయ వృత్తి

జీతాలు నిల్, గౌరవ వేతనం నిల్... రోజు ఖర్చు ఫుల్

ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి కేంద్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులు

మనోహరాబాద్,ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) కరోనా విపత్తులో ఎందరో ప్రాణాలు విడిచారు, మరి కొందరు కరోనా భారిన పడి ఆర్థికంగా చితికిపోయిన ప్రభుత్వాలు, నేతలు ఆదుకున్న పాపాన పోలేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు ఎన్నో ఆశలు పెట్టుకున్న వారికి రాజకీయ నాయకులు అడియాశలు చేశారు. మారిన కాలానికి అనుగుణంగా పెపర్ నుంచి టీవి నుంచి సోషల్ మీడియా రంగప్రవేశం చేయడంతో పత్రికా రంగానికి కష్టాలు మొదలయ్యాయి. రాజకీయ నాయకులు సోషల్ మీడియాను వేదిక చేసుకొని ఫ్రీ ప్రచారాలు కామధేను వృక్షంగా నేతలకు మారిపోయింది. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు మీడియాతో ఒక మాట ఎన్నికల సమయంలో నేతలు అవలంబిస్తున్న విదానాలు మరోలా మారిపోయాయి. తమదాకా వస్తేనే ఏదైనా తెలుస్తుంది అన్న చందంగా ఎన్నికలు రానే వచ్చాయి, నేతలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చే వాగ్దానాలు మాదిరిగా నేతల అసలు రంగు బయట పెడుతున్నారు. ఎన్నికల ముందు మాకు ఈ సారి వస్తున్న ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా వుంటాయి, ఎన్నికల్లో మీ సహకారం ఎంతో అవసరం, ఈ ఎన్నికలో గెలుస్తే తప్పకుండా మంత్రి పదవి వస్తుంది సహకరించాలని కల్లి బొల్లి మాటలు చెప్పిన విషయాలు ప్రతి మీడియా సోదరులకు గుర్తుకొస్తున్నాయి. ఎన్నికలు రానే వచ్చాయి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వార్డు పర్యటనలు, ప్రెస్ మీట్ లు చెరికలతో మీడియాకు క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నారు. కంపిణి ప్రతినిధుల సైతం టార్గెట్ పై కోటి ఆశలు పెట్టుకున్నారు. టార్గెట్ రీచ్ కాక పోతే జీతాలు లేని ఉద్యోగాలకు భద్రత కరువవుతోంది. వివిధ పత్రికలు మేనేజర్లు, బ్యూరో, ఇంచార్జీలు నేతలను కలవడానికి చక్కర్లు కొడుతున్నారు. కంపిణీ ప్రతినిధులను చూస్తున్న రాజకీయ నేతలు కళ్ళు గప్పి తిరుగుతున్నారు. నేతల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్న ప్రయోజనం కనిపించడం లేదు. ఎండలు 43 డిగ్రీలు ఒక వైపు టార్గెట్ కళ్ళ ముందర కనిపిస్తుండటం తో మంచినీటికి అన్నానికి సైతం మరచిపోతు నేతల కోసం ఎదురుచూపులు ఎండమావిలా కనిపిస్తున్నాయి. వార్తలు ఫుల్ ఆదరణ నిల్ గా మారిపోయింది. చోటా మోటా నాయకులను కలిసేందుకు తీరిక వున్న రాజకీయ నాయకులు మీడియాతో క్షణం మాట్లాడే తీరిక కనిపించడం లేదు. ఒక ప్రధాన పార్టీకి అనుకూలమైన పత్రిక సైతం విసుగు చెంది వారం రోజులుగా ఒక నాయకుడి వార్తలు నిలిపివేశారని తెలుస్తోంది. అధికారికంగా వున్న పత్రికలకు సైతం రాజకీయ నాయకులు న్యాయం చేయలేక పోతున్నారు. రాజకీయ నాయకులందరూ చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని అన్ని వర్గాలకు మొండి చెయ్యి చూపించడంతో చప్పగామారిపోయాయి. రాజకీయ నాయకులు పోలింగ్ వరకు మీడియా పెద్దలకు కనిపించకుండా తిరుగుతూ పోలింగ్ ముందు తృణమో పనమో ఇచ్చి చేతులు దులుపుకునే ఆలోచనలో వున్నట్టు సమాచారం. రాజకీయాల్లో సమవుజ్జీలు వుంటేనే ఎన్నికైన రక్తి కడతాయని మేధావులు పేర్కొంటున్నారు. ఎన్నికలు పొల పలుగా వుంటాయనుకుంటే తుకలుగా మారినట్టు కనిపిస్తున్నాయి. పార్టీలో చేరుతున్న వారికి మాత్రం నేతలు అన్నీ రకాలుగా చూసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో ఆర్థిక సమస్యలు కసింతైన మేలు జరుగుతుందని భావిస్తే ప్రతి రోజూ పెట్రోల్, నీళ్ళు, మజ్జిగ, బోజనాల ఖర్చు తడిసి మోపడవుతుంది. రాజకీయ నాయకుల ప్రచారాలు ఒక వైపు అధికారుల ప్రెస్ మీట్లు మీడియా మిత్రులందరికీ భారంగా మారిపోయింది. నేతలు మొండి చెయ్యి చూపడంతో మీడియా అయోమయంలో పడింది. పెన్ డౌన్ చేద్దామని భావిస్తే మనస్సాక్షి ఒప్పుకోవడం లేదు. రానున్న రోజుల్లో మీడియా నిర్ణయం ఎలా వుంటుందో ఏమో వేచిచూద్దాం..!

సమాజంలో జరిగి ప్రతి చిన్న విషయాన్ని ప్రభుత్వానికి, నేతలకు, ప్రజలకు వారసులుగా మీడియా పనిచేస్తుంది. వార్తల సేకరణ కోసం ప్రాణాలు లెక్కచేయకుండా రాత్రి, పగలు అనే భేదం లేకుండా ఎండకు, వర్షాలకు, చలికి, కరోనా విపత్తులు, వరదలు, రోడ్డు ప్రమాదాలు లాంటి ఎన్నో సంఘటనలు అందరికీ తెలిసేవిధంగా ప్రపంచ వ్యాప్తంగా మీడియా ప్రతినిధులు అహర్నిశలు కుటుంబాలను లెక్కచేయకుండా తిండి, నిద్రను లెక్క చేయకుండా ఒక్క రూపాయి జీతాలు లేకుండా పనిచేస్తున్నవారే పాత్రికేయులు సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ అనే గౌరవం నేడు ఖాళీ స్తంభాలుగానే కనిపించే స్థితికి చేరుకున్నాయి. శ్రమకు తగ్గ ప్రతిఫలం లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి కేంద్రీకరిస్తున్నారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

మొదటిపేజీ తరువాయి..

సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హాజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి. తెలంగాణలో మే 24 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సెంకడియర్ పరీక్షలు జరగనున్నాయి. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఆయా కాలేజీల్లో స్వీకరించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించి కూడా ఇదే సమయంలో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 100, రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఇంటర్ ఫస్ట్, సెంకడియర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ 64.19 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డి జిల్లా టాప్ లో నిలిచింది. 2023 ఫలితాలతో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది.

అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

మొదటిపేజీ తరువాయి..

ఉండేలా చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో తెలియదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం మెడలు వచ్చి 420 హామీలను అమలు చేయించేలా పోరాటం చేస్తామన్నారు. జైళ్లకు భయపడే వ్యక్తి తాను కాదన్నారు కేసీఆర్. తాను జైళ్లకు బయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. నల్గొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మళ్లీ మీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం, నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జునసాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్ఎంబీకి అప్పగించారు. మీరంతా కళ్లారా చూశారు. మీ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హామీలు ఇచ్చారు. 420 హామీలు ఇచ్చి.. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు మీకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండించాం. ఇవాళ ఈ రోజు ఏమైంది? సాగర్‌లో నీళ్లు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియదు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయింది కరెంటు ? ఏమైంది కరెంటుకు ? వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమర్థులు రాజ్యమేలుతున్నరు. కరెంటు ఎందుకు ఆగమవుతుంది' అంటూ రేవంత్ సర్కారును కేసీఆర్ ప్రశ్నించారు.ప్రజలను ఎందుకు బాధలుపెడుతున్నరు? మిగులు కరెంటు ఉండే పద్ధతిలో మేం చేశాం. ఆ మాత్రం మీకు చేయచేతనైతలేదా? సరఫరా జరిగిన కరెంటును అలాగే ఇవ్వచ్చు కదా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? మిషన్ భగీరథతో మంచినీళ్లు తెచ్చి అర్బన్ ఏరియాలో.. మున్సిపల్ ఏరియాలో అన్నివర్గాల పేదలకు దొరకాలని ఒక్కరూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. ప్రతి ఇంట్లో నల్లా బిగించి ప్రతి ఇంటికీ నళ్లా నీరందించాం. ఇవాళ మిషన్ భగీరథ ఎందుకు నడుపలేకపోతున్నరు. మీ తెలివితక్కువ తనం ఏందీ? దయచేసి ప్రజలు

ఆలోచించాలి. ఆ నాడు నీళ్లకోసమే గోస. నాలుగైదు నెలలకే.. కేసీఆర్ పక్కకు జరుగంగనే ఎందుకు మాయమై పోయినయ్ ? ఎందుకు బాధపడుతున్నరు ? సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో ఉన్న మంత్రులు కేసీఆర్‌ను తిట్టడం ఒకటే పని. కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి తప్పా.. పంటలు ఎండబెట్టారు.. రైతుబంధు ఎగొట్టారు.. రైతుబంధు ఐదెకరాలు అని మాట్లాడుతున్నారు. ఏం పోయింది మీ అబ్బసొత్తా ? ఇచ్చేందుకు మీకు ఏం బాధ్దైంది. ప్రభుత్వం సహాయం లేకుండా ప్రపంచంలో ఎక్కడా రైతులు వ్యవసాయం చేయడం లేదు. దాన్ని గమనించే భారతదేశంలో తొలిసారిగా రైతులకు అండగా ఉండాలని, అప్పులు తీరాలని బ్జడెట్ నుంచి రూ.15వేలు-రూ.16వేలకోట్లు పెట్టి రైతుబంధు ఇచ్చాం. నేను వస్తుంటే ఆర్జాలబావి దగ్గర బస్సును రైతులు ఆపారు. సార్ 20 రోజులైంది ధాన్యం తెచ్చి ధాన్యం కొనడం లేదని చెప్పారు. ఎందుకు వస్తుంది ఈ పరిస్థితి ? బీఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఇదే నరేంద్ర మోదీ వడ్లు కొన అని మొండి కేస్తే.. ముఖ్యమంత్రితో సహా తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఢిల్లీలో ధర్నా చేసి.. నరేంద్ర మోదీ మెడలు వంచి.. మా తెలంగాణ పండిస్తున్నది. న్యాయంగా కొనాలి అని చెప్పి కొనుగోలు చేసేలా చేశాం. మద్దతు ధర రూపాయి తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లలో వేశాం' అన్నారు. నల్గొండ జిల్లాలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగుతుండగా.. ఆయన బస్సును ఆపి నల్గొండ మండలం ఆర్జాలబాయి రైతన్నలు తమ గోడు వినిపించారు. ఐకేపీ సెంటర్ నుంచి గన్నీ బ్యాగుల ప్రదర్శన చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. 20 రోజుల నుంచి కల్లాల్లో వడ్లు పోసుకొని కూర్చున్నామని ధాన్యం ఎవరూ కొనడం లేదని ఆవేదన చెందారు. కరెంటు లేదని రైతు బతుకు అంతా ఆగమైందని కేసీఆర్ కు ఫిర్యాదు చేశారు. మీరున్నప్పుడు ఎండాకాలం కుడా నీళ్లు మత్తళ్లు దుంకేవి.. మీరు ఉన్నప్పుడే మంచిగుండే సార్.. మల్లా మీ పాలనే రావాలని నినాదాలు చేశారు. రైతు బంధు లేదు.. 500 బోనస్ అన్నరు అది బోగస్ అయింది.. మేం పండించి కల్లంల పోసిన ధాన్యాన్ని కొంటలేరు. ఇగ బోనస్ ఏమిస్తారు సార్. కాంగ్రెస్ పాలన అంత బోగస్ పాలన అయ్యిందని రైతన్నలు గోడు వెళ్లబోసు కున్నారు. పోరాడి సాధించుకుందాం నీళ్లు, కరెంటు మళ్లా తెచ్చుకుందాం పోరాటానికి సిద్ధంగా ఉండండి అని కేసీఆర్ పిలుపు ఇచ్చారు. అంతకుముందు అన్నెపర్తి దగ్గర కూడా కేసీఆర్ ను ఆపి ఇదే తరహాలో రైతన్నలు తమ గోడు వెల్లబోసుకున్నారు.

రాయబరేలిలో ప్రియాంక బిగితే... వరుణ్‌ను రెడీచేసిన బిజెపి అధిష్టానం

మొదటిపేజీ తరువాయి..

చెందిన వరుణ్‌గాంధీని ఎన్నికల బరిలోకి దించాలని బీజేపీ నిర్ణయించింది. రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వరుణ్‌గాంధీకి బీజేపీ తాజాగా ఆఫర్ ఇ

కొత్త మెషిన్లు ఏర్పాటు చేసి ప్లేడే లు ఇవ్వాలి

మందమర్రి , ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) :
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా వర్క్ షాప్ లోని పలు సమస్యలపై బుధవారం ఇంజనీర్ కృష్ణా రెడ్డి కి

వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వర్క్ షాప్ లోని పాత మిషన్ల స్థానంలో కొత్త మిషన్లను ఏర్పాటు చేయాలని, నాణ్యమైన కొత్త టూల్స్ ను అన్ని సెక్షన్ లకు ఇవ్వాలని, ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందికి కొత్త కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని, కోవిడ్ కు ముందు ఇచ్చిన విధంగానే అన్ని సెక్షన్ లకు ప్లే డే లు కల్పించాలని, ఏరియాలో వర్క్ షాప్ లో ఖాళీగా ఉన్న మౌల్డర్ బ్లాక్ స్మిత్ పోస్టులను భర్తీ చేయాలని, వాహనాలను సర్వీసింగ్ చేసే ఆటో గ్యారేజ్ సెక్షన్లో సర్వీసింగ్ ప్లాట్ ఫాంను ఏర్పాటు చేయాలని, డిప్యూటేషన్ పై పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకటస్వామి, పిట్ సెక్రటరీ భేతి భరత్, జే.సంతోష్, అన్వేష్, ఓ. మధు, సదానందం, ఎస్.శ్రీనివాస్, ప్రమోద్, జహీద్ అలీ, రియాజుద్దీన్, వివిధ సెక్షన్ల కార్మికులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాల నిర్వహణకు దరఖాస్తుల స్వీకరణ

మందమర్రి , ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) :
సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాల బాలికలకు) వేసవి శిక్షణ కొరకు వివిధ

క్రీడాంశాల్లో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్ బాల్ శిక్షణ ఇచ్చేందుకు అర్హత కలిగిన పిఈటి లు 2024 ఏప్రిల్ 29 సాయంత్రం 5 గంటల లోగా మందమర్రి జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తు చేసుకోవాలని పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా క్రీడల్లో అనుభవం కలిగిన పిఈటి లు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కలిగిన క్రీడాకారులు శిక్షణ ఇచ్చేందుకు అర్హులని, 25 రోజుల శిక్షణకు గౌరవ వేతనం అందిస్తామని తెలిపారు.

కాలేజీ టాపర్ గా నిలిచిన బానోత్ అక్షయ

మందమర్రి , ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) :

ఇటీవల ప్రకటించిన మల్టి పర్పస్ హెల్త్ వర్కర్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థిని బానోత్ అక్షయ ఎం పి హెచ్ డబ్ల్యూ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 961 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచారు. కాగా మొదటి సంవత్సర ఫలితాలలో ఎం పి హెచ్ డబ్ల్యూ నందు డి. రాగ సుధ 477 మార్కులు సాధించారు.

అభ్యర్థి గెలుపే ధ్యేయంగా బి ఆర్ ఎస్ ప్రచారం

నేరడిగొండ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్ద ఎత్తున బి ఆర్ఎస్ పార్టీ మండల ఎంపీపీ రాథోడ్ సజన్ , ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ప్రతి ఇంటింటి కెళ్ళి

బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపే ధ్యేయంగా మండల లో ముమ్మర ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు, బుధవారం తేజపూర్, వడూరు, దర్నే తండా, బొందడి, గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించి మళ్లీ బిఆర్ఎస్ కి పట్టం కట్టాలని ఓటర్ మహాశయులకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సయ్యద్ జహీర్, వడూర్ ఎంపీటీసి అంబేద్కర్ పండరి,శివారెడ్డి,మదన్ సింగ్, లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి , పోతా రెడ్డి , రంజిత్ రెడ్డి ,నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో మెరిసిన కస్తూర్బా విద్యార్తినీలు

నేరడిగొండ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)

బుధవారం ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సర విద్యార్థుల పరీక్ష ఫలితాలలో కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు 100% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ రజిత పేర్కొన్నారు, బైపీసీ నుండి జి అంజలి,1000/906 మార్కులు సాధించి, ఎంపీసీ నుండి ఇ సుస్మిత,1000/925 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపాల్ అందరూ అభినందించారు ఈ ఫలితాలు సమిష్టి కృషితో సాధించినందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన బైంసావాసి సృజన

బైపిసిలో మొదటి సంవత్సరంలోహ440 మార్కులకు గాను 437 మార్కులు

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 24,(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో బైంసా పట్టణానికి చెందిన గడపాలే



సృజన బై.పి.సి గ్రూపులో మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. భైంసా పట్టణ పోలీస్ స్టేషన్ లో సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గడపాలే అంబాదాస్, సంగీత దంపతుల రెండవ కూతురు గడపాలే సృజన హైదరాబాద్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మియాపూర్ లో విద్యను అభ్యసించారు. రాష్ట్రములో ప్రతిభ సాధించిన సృజనకు కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

విద్య విజ్ఞానంతో పాటు సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుంది

మందమర్రి , ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) :
విద్యను అభ్యసించడం వలన విజ్ఞానంతో పాటు సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుందని వయోజన విద్యా శాఖ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ఏ. బాబురావు అన్నారు. స్టడీ టూర్ లో భాగంగా బుదవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని వయోజనవిద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యాసకులు, శిక్షకులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు మాత్రమే కుటుంబాన్ని సమాజాన్ని తీర్చిదిద్దగలరని అన్నారు. చదువుకునేందుకు వయసు అడ్డం కాదని మహిళలు విద్యను మధ్యలో అపవద్దని ఓపెన్ డిగ్రీ, ఇంటర్ చదువుకునేందుకు ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. వయోజన విద్యా కార్యక్రమాల్లో మంచిర్యాల జిల్లా ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. హార్టికల్చర్, సెరి కల్చర్ జిల్లా అధికారి వి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్య వల్లనే మనిషికి సమాజంలో గౌరవం పెరుగుతుందని అన్నారు. పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి జిల్లా స్థాయి అధికారిగా ఎదిగినట్లు తెలిపారు. విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ఉన్నతంగా ఎదిగిందుకు విద్య తోడ్పడుతుందని అన్నారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మహిళలకు చదువుతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు జిల్లా అధికారుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం అభ్యాసకులు నోట్స్ ను అందించారు. ముఖ్య అతిథిలను శిక్షకులు ఘనంగ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో విద్యా శాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ ఏ. సత్యనారాయణ మూర్తి, డి.అర్.పి లు పోకల వెంకటేశ్వర్లు, అశోక్ రావు, బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్, రామసాని శేఖర్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

– లయన్ సుగుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్

ప్రజాజ్యోతి ఏప్రిల్ 24(చెన్నూరు)
ఈ నెల 28న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మాక్స్ కేర్ మరియు రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రి వారి సహకారంతో చెన్నూరు

పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హలులో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపుకు సంభందించిన గోడ ప్రతులను మహేశ్వరి సమాజ్ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు దాదాపు 210 దేశాలలో కొనసాగుతున్నాయని, చెన్నూరు పట్టణ కేంద్రంగా గత కొద్ది రోజుల క్రితం 350మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపు సేవలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని సుగుణాకర్ రెడ్డి అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ గర్రిళ్ల మంచిర్యాల అధ్యక్షుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, వృత్తిరిత్యా జిల్లా కేంద్రంలో ఉంటున్నప్పటికీ స్వగ్రామమైన చెన్నూరుకు ఏదైనా చేయాలనే సదుద్దేశ్యంతో గత కొద్ది రోజులుగా చెన్నూరు పట్టణ కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా 350 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు సైతం నిర్వహించమని, ఈ నెల 28న కూడా పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హలులో మాక్స్ కేర్ మరియు రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును మారుమూల ప్రాంత ప్రజలు కూడా పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందులో భాగంగా ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి సమాజ్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ లాహోటి, సభ్యుడు నారాయణ ముందడా, పట్టణ వైద్యుడు శంకర్ లాల్ లాహోటి, లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు డాక్టర్ లయన్ రాకేష్, కోశాధికారి లయన్ శంకర్ లింగం, జాడి తిరుపతి, వెంకటనర్సయ్య, నిమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మందమర్రి , ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) :
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు విధిగా పదికి పైగా మొక్కలు నాటాలని కేకే 5 గని మేనేజర్ అల్లావుద్దీన్ తెలిపారు. బుధవారం కేకే 5 గని సమీపంలో గల బలరాం వనం నుండి మిషన్ లైఫ్ స్టైల్ లో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్ తో వాతావరణ సమతుల్యత దెబ్బతిని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. మితిమీరిన ఇంద న వినియోగంతో పాటు ప్లాస్టిక్ వస్తువులు ప్రతి పనికి వినియోగించడం వలన ఆరోగ్యం పై వీటి ప్రభావం తీవ్రంగా చూపుతోందని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల వల్ల భూగర్భ జలాలు కూడా దెబ్బతింటున్న అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఒకానొక సందర్భంలో పశువులు ఈ ప్లాస్టిక్ పదార్థాలను భుజించి మృత్యువు వాత పడుతున్నాయని కూడా తెలిపారు. అనేక దేశాలలో వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిల్ వినియోగాన్ని పెంచుతున్నారని తెలిపారు. సైకిలు వాడడం వల్ల శరీరంలోని ప్రతి అవయవాల ప్రభావం పడిల ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. ప్రతి ఉద్యోగి వారి వారి నివాసాల్లో వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలని తెలిపారు. మంచి విటమిన్లతో కూడినటువంటి పరిమిత భోజనాన్ని భుజించాలని చెప్పారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు తప్పకుండా పరిమిత ఇంధనం వినియోగించుకోవాలని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలన్నారు. భావితరాల భవిష్యత్తు

బాగుండాలన్న మానవాళి మనుగడ కొనసాగాలన్న పర్యావరణం ఒకటే శరణ్యమని గుర్తించాలన్నారు. వృక్షో రక్షితే రక్షిత హా అనే నినాదాన్ని చాటాలని చెప్పారు. అనంతరం ఉద్యోగులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేకే ఐదు గని అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్ గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి గాన్ల సంపత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అందరు సమన్వయంతో పనిచేసి, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

నిర్మల్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)
జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి విజయ లక్ష్మి , జిల్లా విద్యా శాఖాధీకారి శ్రీ డా. ఏ. రవీందర్ రెడ్డి లతో కలిసి, బుధవారం రోజు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల గ్రౌండింగ్ పనులపై ఇంజినీరింగ్ అధికారులు, మండల విధ్యాధికారులు, ఎంపీడిఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, డి పీ ఎం లు, ఏ పీ ఎం లు, ఎం ఐ ఎస్ లు, సీ సీ ఓ లు, సీ ఆర్ పీ లతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, సంబంధిత శాఖల అధికారులు అందరు సమన్వయంతో కలిసి పనిచేసి, అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కింద జిల్లాలో 672 పాఠశాలలు ఎంపిక చేయబడినాయని, వీటిలో దాదాపు 3వేల మరమ్మత్తు పనులు గుర్తించడం జరిగిందని, ఈ పనులలో ఇప్పటివరకు 1000 పనులు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, ఇంకా చాలా పనులు మొదలు కాలేదని, కాబట్టి అందరూ సమన్వయంతో శనివారం లోపు గౌండింగ్ పనులు 100 శాతం పూర్తి చేయాలనీ, అలాగే పూర్తి పనులను మే మాసాంతానికి పూర్తిచేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన 5 రకాల పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ, పాఠశాలలో ఏ విధంగా డ్రింకింగ్ వాటర్ మరియు వాష్ ఏరియాలను ఏర్పరచాలో హాజరైన వారికి తెలియజేశారు. అలాగే విద్యుత్ మరమ్మతుల కింద ప్రతి తరగతి గదిలో 3 ట్యూబులు, 2 ఫ్యాన్లు, వరండాలో ట్యూబ్ లు , ఫ్యాన్ లు మరియు పాఠశాల బయట కూడా విద్యుత్ బల్బ్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. మరుగుదొడ్ల మరమ్మత్తులకు సంబంధించి గుర్తించిన పనులను పూర్తిచేయాలని తెలిపారు. బాలురకు, బాలికలకు అవసరమైన చోటనే ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల కొరకు 101 మరుగుదొడ్ల ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పాఠశాలలలోని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా కొత్త మరుగుదొడ్లు మంజూరు చేయాలన్నారు. ఇక పాఠశాల మరమ్మత్తు పనులలో నేల, గోడలు, తలుపులు, కిటికీలు వంటి వాటిలో ఎక్కడెక్కడ మరమ్మతుల అవసరమో అక్కడ మాత్రమే పనులు చేయాలని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల స్లాబు మీద సిమెంట్ తో బీటి కోటింగ్ వేయించాలని ఆయన తెలియజేశారు. చేపట్టిన ప్రతి పని యొక్క పనికి ముందు ఫోటోలు, పని జరుగుతున్నప్పుడు ఫోటోలు, మరియు పని పూర్తయిన తర్వాత ఫోటోలు ఖచ్చితంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆయన మండలాల వారి, కాంప్లెక్స్ వారి అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పనుల పర్యవేక్షణ బాధ్యతను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాలని ఆయన సూచించారు. 25% ముందస్తు నిధులు మంజూరు చేయడం జరిగిందని, డబ్బులు కూడా ఖాతాలలో జమ అయ్యాయని, కావున ప్రతి పాఠశాలలో అన్ని పనులు ప్రారంభించాలని, అదేవిధంగా పనిచేయు వారికి తీర్మానం చేసుకొని డబ్బులు ఇచ్చి, పని పూర్తి చేయించాలని ఆయన తెలిపారు.

అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు మరియు విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు వేరువేరుగా నివేదికలు రూపొందించి అందించాలని, దీని వల్ల పారదర్శకత వస్తుందని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేసవి సెలవులు కదా అని చూడకుండా, ప్రతి పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అందుబాటులో ఉండి, పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. డిఆర్డిఏ మాట్లాడుతూ జిల్లాలోని ఏ పీ ఎం లు, తమ మండలాల పరిధిలో ఉన్న పాఠశాలల్లో అన్ని పనులు మొదలు పెట్టి, పనులు పూర్తి అయ్యేలా చూడాలని తెలియజేశారు. పనులు చేసినందుకు మూడు శాతం సేవా రుసుము కూడా ఇవ్వడం జరుగుతుందని వీవోలకు తెలియజేయాలని ఆమె తెలిపారు. ఏపీఎంలు తమ పరిధిలోని పాఠశాలలలో ఉన్నటువంటి అన్ని పనుల నాణ్యతను కూడా పర్యవేక్షణ చేయాలన్నారు.
ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ, వివిధ ఇంజినీరింగ్ శాఖల ఈ.ఈ.లు, ఏ.ఈ.లు, సెక్టోరల్ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, డిపిఎంలు, ఏపీఎంలు, ఎంఐఎస్ లు, సిసిఓలు, సిఆర్పిలు, మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

నేరడిగొండ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో బుధవారం ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బోథ్ మండల కౌట ముదిరాజ్ సంఘ సభ్యులు 30 మంది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ముక్కుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ లో చేరామని, పేర్కొన్నారు, గజేందర్

మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వాములు కావాలని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై ఉన్న మక్కువతో పార్టీలో చేరడం శుభ పరిణామంగా పేర్కొన్నారు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అడే గజేందర్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రపోల్చందర్ రెడ్డి, నాయకులు రాజు రెడ్డి, సాయన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)
నిర్మల్ జిల్లా సోన్ మండలములో సిద్దలకుంట,లోకల్ వెల్మల్ గ్రామాలలో అదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి

ఆత్రం సుగుణ ను చేతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరిస్తూ చేతు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణ ను ఎంపీ గా గెలిపించాలని కోరనైనది. ఈ కార్యక్రమములో నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, న్యాయవాది శ్రీమతి అల్లూరి కృష్ణవేణి ,నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్ , సోన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి , మండల సోషల్ మీడియా కోర్దినేటర్ గడ్డం నర్స రెడ్డి , సీనియర్ నాయకులు గడ్డం నర్సా రెడ్డి ,శేఖర్ ,ప్రవీణ్,సాయన్న, వినోద్,రవి,వాసవి, లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయడం జరిగినది.

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించండి

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం

ఆదిలాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్ రెడ్డి ప్రచారం చేపట్టారు. బుధవారం ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా ఇందిరాప్రియదర్శిని స్టేడియంలో వాకర్స్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అంశాలను, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు వివరించడం జరిగింది. అనంతరం ఆదిలాబాద్ పట్టణంలోని చిలుకూరి లక్ష్మి నగర్ లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. బేల మండల కేంద్రంలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి సుగుణక్క తో కలిసి వరసంతలో భాగంగా పలువురు వ్యాపారాలు, రైతులను, మహిళలను, యువతను కలిసి మహిళలకోసం, యువతకు సంబందించిన గ్యారెంటీలపై, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను వివరించడం జరిగింది. ఆగస్టులో రైతు రుణమాఫీ కి సంబందించిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు తెలపడం జరిగింది. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో పాల్గొన్న జడ్పిటిసి

దేవరకద్ర, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ డేవిడ్ వివాహ వేడుకలలో బుధవారం అడ్డాకుల జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ

కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజాగోరి, సింగిల్ విండో అధ్యక్షులు జితెందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఎలుసరి బాలరాజ్, బొడ్డు రమేష్, బాబు, టంకరి వెంకటేష్ యాదవ్ , లక్ష్మన్న, మనోహర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నారీ శక్తి అవార్డు అందుకున్న రత్నకుమారి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 24:
పలు రంగాలలో విశేష సేవలు అందించిన వ్యక్తులకు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ సారస్వత

పరిషత్ లో బుధవారం పలువురు వ్యక్తులకు అవార్డులు, మెడల్స్,పట్టాలు అందజేశారు. లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో 50 మంది ఉత్తమ సేవలందించిన వ్యక్తులకు, నారీమణులకు అవార్డులను అందజేయడం జరిగింది. ఇందులో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన రాజ్ కుమార్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన బతికినోళ్ళ రత్నకుమారికి భారతీయ నారి శక్తి ఇంటర్నేషనల్ అవార్డును అందజేశారు.నారీ శక్తి ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న రత్న కుమారుని పలువురు అభినందించారు. భవిష్యత్తులో ఇంకా పలు అవార్డులు సాధించి సమాజ సేవలో ముందు ఉండాలని కోరారు. రత్నకుమారి మాట్లాడుతూ.. ఇలా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది ఇంకా ప్రజలకు మెరుగైన సేవను అందించడానికి సయాసక్తులతో ముందుకు కొనసాగుతానాన్ని సంతోష పరచడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన వంశీ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో)
జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో బుధవారం పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే

మధుసూధన్ రెడ్డి, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తో కలిసి ఎంపీ అభ్యర్థి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ఉద్యమ నేత మున్నూరు రవి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులను అయన చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు సంజీవ్ కుమార్ ముదిరాజు, వినోద్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నర్సింహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ తనిఖీల్లో రూ.6,76,920 లు సీజ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 24 :
లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో ఈరోజు రూ.6,76,920 లను పోలీస్ అధికారులు సీజ్ చేసి,జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహనాల తనిఖిలలో ఐదుగురు వ్యక్తుల నుండి రూ.3,97,420 లు (సలీం పాషా నుండి 1 లక్ష , షేక్ మహమ్మద్ ఫరూక్ నుండి 1లక్ష, షేక్ అబ్దుల్లా నుండి రూ.58,500,ఎండి ఇమ్రాన్ నుండి రూ.80,000 లు, విశ్వనాథ్ రెడ్డి నుండి రూ.58,920లను),ఐజ మండలం వెంకటాపురం స్టేజీ లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి రూ.95,000 లను,మానో పాడు మండల%శీ% లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి రూ.70,000లను, కెటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ నందిన్నె చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి వద్ద నుండి రూ.1,14,500లను మొత్తం రూ.6,76,920లను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వెంటనే ఖచ్చితంగా ఆన్ లైన్ రశీదు పొందాలి : జిల్లా ఎస్పీ రితీరాజ్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 24 :
పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన వెంటనే పిర్యాదు దారులు ఆన్లైన్ రిసిప్ట్ తప్పని సరి పొందాలి.ప్రజలు ఎవరైనా తమ సమస్యల పై గాని,ఇతర అంశాల పై గాని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి పిర్యాదు చేసినప్పుడు వెంటనే తప్పని సరిగా రిసెప్షన్ సిబ్బంది ఇచ్చే ఆన్లైన్ రిసిప్ట్ పొందాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ ప్రజలకు సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సిబ్బంది ని కేటాయించి పని తీరును మెరుగుపరిచి, బాధితులకు వేగవంతంగా పోలీస్ సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ కు పిర్యాదు రాగానే అక్కడే ఉండే రిసెప్షన్ సిబ్బంది సిసిటీఎన్ఎస్ అప్లికేషన్ లోనీ పీ ఎం ఎస్ (పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం) లోకి వెళ్లి పిర్యాదు వివరాలు అప్డేట్ చేసి,పిర్యాదు దారుడు వ్రాత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదును అప్లోడ్ చేయడం జరుగుతుంది.అనంతరం పిర్యాదు స్వీకరించినట్లు ఒక నెంబర్ కేటాయించిన రిసిప్ట్ పిర్యాదు దారులకు పోలీస్ సిబ్బంది ఇవ్వడం జరుగుతుంది.దీనిని ప్రతి ఒక్క పిర్యాదు దారుడు తప్పకుండా పొందాలి.ఏదైనా ఒక షాపు కు వెళ్ళి మనం ఒక వస్తువును కొన్నప్పుడు ఎలా అయితే రిసిప్ట్ పొందుతమో,అదే విధంగా పోలీస్ స్టేషన్ లో ఏదైనా సమస్య,విషయం గురించి పిర్యాదు చేసినప్పుడు తప్పని సరిగా పోలీస్ వారి నుండి రిసిప్ట్ పొందాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.ఈ విధంగా రిసిప్ట్ పొందడం ద్వారా ఎన్ని రోజులకు అయిన పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇచ్చిన పిర్యాదు పై పోలీస్ అధికారులు ఏలాంటి చర్యలు తీసుకున్నారో అడుగవచ్చు అని,అలాగే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్టు గా ఎవిడెన్స్ కు ఉపయోగపడుతుందని, తమకు జరిగిన న్యాయం పై సంతృప్తి చెందక పోతే పై స్థాయి అధికారులను కలిసినప్పుడు గతంలో పిర్యాదు చేసిన ఆధారాలు చూపడం వల్ల పై స్థాయి అధికారులు అట్టి పిర్యాదు పై క్రింది స్థాయి పోలీస్ అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారో అడిగేందుకు విలుగా ఉంటుందనీ కావున ఎవరైనా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పుడు తప్పని సరిగా పిర్యాదు దారులు రిసిప్ట్ పొందాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

ఇంటర్ ఫలితాల్లో రిషి విద్యార్థుల జయకేతనం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో)
తెలంగాణ ఇంటర్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మహబూబ్ నగర్ కు చెందిన రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను

సాధించి జయకేతనం ఎగురవేశారు. రిషి కళాశాలలో ద్వితీయ సంవత్సరం యం.పి.సి చదువుతున్న వి. అమూల్య వెయ్యి మార్కులకు గాను 993మార్కులు, 991 మార్కులతో ఎస్. సాకేత్ సింగ్ అగ్రభాగాంలో నిలిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో నిలిపిందని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్ కళాశాల సలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. రిషి జూనియర్ కళాశాల నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ సంచలన ఫలితాలకు కేంద్ర బిందువుగా మారిందని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్ అన్నారు.అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారం ప్రణాళికాబద్ధమైన సమగ్ర ప్రణాళికతోనే ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలతో రిషి కళాశాల అగ్రభాగాన నిలుస్తోందన్నారు.
బై.పి.సి విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అహ్మదున్నీసాబేగం వెయ్యి మార్కులకు గాను 989 మార్కులు సాధించి అగ్రభాగాన నిలిచిందన్నారు. దానియా నాజిష్ 987 మార్కులు కె. అనన్య 985 మార్కులు అంకితారెడ్డి 983 మార్కులు, జి. సుమేధాచంద్ర 982 మార్కులు సాధించి కళాశాలకు జిల్లాకు పేరు తెచ్చారని కరస్పాండెంట్తె తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కళాశాలకు చెందిన కె. విజ్జి 470 మార్కులకు గాను 468 మార్కులు, యం. వర్షిణి 468 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని తెలిపారు. బై.పి.సి విభాగంలో తరుణ్నాయి, ఎ. భావన కె. హిమబిందు 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు యం.పి.సి విభాగంలో 76.7 శాతం, యం.పి.సి విభాగంలో 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో యం.పి.సి విభాగంలో 66 శాతం, బై.పి.సి విభాగంలో 83 శాతం ఫలితాలలో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాలయాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.బాణాసంచాకాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు మిఠాయిలను పంపిణి చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రతిభ విద్యార్థుల ప్రభంజనం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో)
బుధ వారం వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం 2024 పరీక్షా ఫలితాలలో ప్రతిభ జూనియర్

కళాశాల విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసి 1 విభాగంలో ఎ. శివశంకర్469/470 రాష్ట్రస్థాయిలోనే ప్రథమ మార్కు సాధించారు. ఈ ర్యాంకు రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిగా రావడం, ఇంటర్మీడియట్ చరిత్రలోనే మొదటిది. అలాగే ఎస్. హన్సిక - 468/470, కె. యశ్వంత్రెడ్డి - 468/470, వై. రమేష్ - 468/470 మార్కులు సాధించారు. అలాగే %ధీరజ-×% విభాగంలో యం. శ్రావ్య - 437/440, పి. మంజు -436/440, జ్ఞైన్ మహ్మద్ - 436/440, సి.హెచ్. కిరణ్ - 436/440 మార్కులను సాధించారు. ఎంపీసీ-%××% విభాగంలో అత్యధికంగా బి. సాత్విక - 992/1000, కె. కావ్య -991/1000, యం. నమిత- 990/1000, ఎస్. లక్ష్మి ప్రవళిక - 990/1000 మార్కులు సాధించారు. బైపిసి-%××% విభాగంలో ఆర్. చంద్రిక - 988/1000, జి. సౌందర్య - 986/1000, మార్కులను సాధించారు. ఎంపిసీ -%×% విభాగంలో 400 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 381 గురు విద్యార్థులున్నారు. బైపిసి-%×% విభాగంలో 400 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 71 గురు విద్యార్థులున్నారు. ఎంపీసీ-%××% విభాగంలో 900 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 368 గురు విద్యార్థులున్నారు. బైపిసి-%××% విభాగంలో 900 మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య 67 గురు విద్యార్థులున్నారు. ఇట్టి ఫలితాలు సాధించిన విద్యార్థి బృందానికి, ఇట్టి ఫలితాలకై అహర్నిశలు కృషిచేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ప్రతిభ కళాశాల గౌరవ సలహాదారులు కె. మంజులాదేవి, వి. లక్ష్మారెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి, కె.జనార్ధన్ రెడ్డి, జి. వెంకటేశ్వర్ రెడ్డి ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

కాంగ్రెస్ మాట ఇస్తే వెనక్కి తీసుకోదు

సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :
కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే వెనక్కి తీసుకోదని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట అర్బన్ మండలంలోని

వంట్టవల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వంపిాళలు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వంపిాళలకు కండువా కప్పి పూజల హరికృష్ణ ఎాారీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలు కూడా కాకముందే టిఆర్ఎస్ నాయకులు కనీసం ఓపిక పట్టడం లేదని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చి రైతులకు రుణమాఫీ చేయాలని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయలేరని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసరడం ఎంతవరకు సబబమని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ లాగా దొంగ ప్రభుత్వాన్ని నడపలేదని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని దేశ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్ధం లక్ష్మి కవిత మార్గ సతీష్ గౌడ్ వహీద్ ఖాన్. తదితరులు నాయకులు పాల్గొన్నారు

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన మట్టిలో మాణిక్యాలు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 24 :
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధించి కళాశాలకు, వారి తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ లింగం అభినందించారు. ఈసందర్భంగా ఆయన

మాట్లాడుతూ,బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలు మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరంలో 109 మంది విద్యార్థులకు 52 మంది విద్యార్థులు పాసై 48 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు, అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో మొత్తం 60 మంది విద్యార్థులకు గాను 39 మంది పాసయి 65% ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. ఈ రకమైన ఫలితాలలో ద్వితీయ సంవత్సర విభాగంలో స్థానిక మల్దకల్ గ్రామానికి చెందిన అలివేలు అనే విద్యార్థిని 1000 మార్కులకు గాను,917 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకు,కళాశాల స్థాయిలో మొదటి ర్యాంకు పొందిన విద్యార్థినిగా తెలిపారు,అదేవిధంగా సిఇసి విభాగంలో మొదటి ర్యాంకు గా పి.రంజిత్ అనే మల్దకల్ గ్రామానికి చెందిన విద్యార్థి 811 మార్కులు వచ్చినట్లు మొదటి సంవత్సరం విభాగంలో బైపీసీ విభాగంలో కె.విశాలాక్షి అని నాగర్ దొడ్డి విద్యార్థిని 440 మార్కులకు గాను 388 సాధించినట్లు, సీఈసీ విభాగంలో వై.సరిత అనే మల్దకల్ గ్రామ విద్యార్థిని 500 మార్కులకు గాను 374 సాధించినట్లు అదేవిధంగా ఎంపీసీ విభాగంలో బింగిదొడ్డి విద్యార్థిని యు.నందిని 470 మార్కులకు గాను 294 సాధించినట్లు వీరందరికీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అందరు కూడా అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలలో అక్షర జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో)
జిల్లా కేంద్రంలోని అక్షరా జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం వెలువడిన ఇంటర్ ఫలితాలలో విజయ డంకా మోగించారాని కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రథమ సంవత్సరము బైపిసి విభాగములో కుమారి ఆయేషా ఇస్రా

సిద్దికి.437/440 భార్గవి436, లక్ష్మీ ప్రియ 436, సానియా ఆఫ్ నైన్ 436, సౌమ్య 431, ఎంపీసీ విభాగములో అఖిల్ గౌడ్462, కృతి శ్రీ 460 , కౌశిక 457, మరియు %దీ%. వర్షిత 457, మార్కులు సాధించారు. ద్వితియో సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో శ్రీ సుహారిత్ భరద్వాజ 988, పి శిరీష 976, గాయత్రి నేహా తబస్సుం 973, త్రిపుర 967, మరియు రేష్మిత 946 లు మార్కులు సాధించారు . ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగములో ఆమెన తబస్సుం 974,, ఆసియా తబస్సు%శీ% 960 అస్మాసిద్దికి 953 లు మంచి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కే ఫణి ప్రసాద్ మరియు కళాశాల యొక్క లెక్చరర్స్ విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను ప్రశంసించారు.

ఇంటర్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన వాగ్దేవి విద్యార్థులు

మహబూబ్ నగర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి బ్యూరో)
జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో బుధ వారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిన ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించారు. సెకండియర్ బైపీసీ విభాగంలో మునావర్ ఫాతిమా 992 మార్కులు ఎంపీసి విభాగంలో సోనియా 990 మార్క్స్ జూనియర్ బైపీసీ విభాగంలో సఫూరా 438 మార్క్స్ జూనియర్ ఎంపీసీ విభాగంలో రేవంత్ రెడ్డి 466 మార్క్స్ ముజామిల్ 466 మార్క్స్ ఇర్ఫాన్ 465 నవనీత్ కుమార్ గౌడ్ 465 మార్క్స్ సాధించారని కళాశాల

కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు వీరిని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఇదే ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదువుతూ జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో చాటాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి కేవలం మనిషికి మాత్రమే ఉంటుందని జీవితంలో ఒక సక్సెస్ ఫుల్ పర్సన్ గా మారడానికి ఇటువంటి విజయాలు దోహదపడతాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి సిబ్బంది సాధిక్, అలీ, మరియు కళాశాల ప్రిన్సిపాల్ గీతా దేవి, ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జోడుముంతల నవీన్

జగదేవపూర్, (ప్రజాజ్యోతి):
నిన్న జరిగిన బీఎస్పీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో తీగుల్ గ్రామానికి చెందిన జోడుముంతల నవీన్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ,ఎస్ టి మైనారిటీ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా ఆత్మగౌరవంతో ఎదగాలి అంటే అంబెద్కర్ చూపిన రాజ్యాధికారం తోనే సాధ్యం అని బహుజనులు తమ ఓట్లు తాము వేసుకొని రాజ్యాధికారానికి దగ్గరవ్వాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు ఓంప్రకేశ్ జిల్లా ఆర్గనైజర్ నరేష్ గజ్వెల్ ఇంచార్జి కె తో జి వినోద్ చారి గజ్వెల్ నియోజకవర్గ అధ్యక్షులు రమనాకర్ గుర్రం ఎల్లం కనకప్రసాద్ చందు ప్రసాద్ పాల్గొన్నారు

తాగు నీరు సరఫరాపై కలెక్టర్ ఆరా

* అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన
* పనుల్లో నాణ్యత పాటించాలని సూచన

మహాముత్తారం,ఏప్రిల్ 24. ప్రజాజ్యోతి : అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు 25 శాతం నిధులు ముందస్తు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మండలంలోని ఆంజనేయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో చేపట్టనున్న మరమ్మత్తు పనులను పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో 9 రకాల పనులు చేపట్టడానికి అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. చేపట్టనున్న పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పాఠశాలలో ఫ్లోరింగ్, మంచినీరు, రూఫ్ లీక్, విద్యుత్, వైట్ వాష్ తదితర పనులు చేపట్టేందుకు 3.64 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పాఠశాల మరమ్మతులు నిర్బహణలో నాణ్యత గల వస్తువులు మాత్రమే వినియోగించాలని ఆదేశించారు.అనంతరం రాజు గృహాన్ని సందర్శించి మంచినీటి సరఫరా ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.రోజూ సరిపడా నీళ్లు వస్తున్నాయా లేదా ప్రతిరోజు ఎన్నిసార్లు నీళ్లు ఇస్తున్నారని,నీళ్లు త్రాగడానికి ఉపయోగ పడుతున్నాయా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏదేని సమస్య వచ్చి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన పక్షంలో పాఠశాలలోని బోరు ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు.ప్రతి ఇంటికి నీరు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. అంతకు ముందు మహాముత్తారం గ్రామంలోని దండిగ సమ్మక్క,లింగంపల్లి కమల గృహాలను సందర్శించి మంచి నీటి సరఫరా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సక్రమంగా మంచినీళ్లు వస్తున్నాయా, వచ్చే నీళ్లు సరిపోతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, పీఆర్ డిఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అప్పుడెట్లుండె ఇప్పుడెట్లుంది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ పార్లమెంట్‌కు బీఆర్ఎస్ అభ్యర్థి గా ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది తధానంతరం ఎంపి కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ యంపిగా కవితను బారీమెజారిటీతో గెలిపిద్దాం అని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎంపీ కవితకు కచ్చితంగా మెజార్టీ ఇస్తామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రజలు తెలుసుకున్నారు టిఆర్ఎస్ కార్యకర్తలు తెలుసుకోవాలి ఎవరు బూతులో వాళ్ళు మెజార్టీ చూపించాలి అవతల కాండిడేట్లు ఖాళీ క్యాసెట్లే మన కవితక్క ఖచ్చితంగా గెలుస్తుంది పినపాక మాజీ ఎమ్మెల్యే రేఖా కాంతారావు అన్నారు ప్రజలు టిఆర్ఎస్కు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్కు గుణపాఠం నేర్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఎవరి ఊరులో వాళ్ళు మెజార్టీ చూపించండి మన పౌరుషాన్ని చూపిద్దాం రేవంత్ రెడ్డికి తెలిసిపోయింది ఆగస్టు వరకు ఉంటాడో లేదో అని అనుమానం ఆయనకే వచ్చింది డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్డి నాయక్ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఒక్క రూపాయి ఇవ్వలేదు సోనీ లేని ముఖ్యమంత్రి సోయిలేనే ఎమ్మెల్యేలకు గుణపాఠం నేర్పుదాం మాజీ మంత్రి ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్ అన్నారు మాలోత్ కవిత మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతినిధులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఓపెన్ టెన్త్,ఇంటర్ పరీక్షలు

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఏప్రిల్ 24. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండల కేంద్రంలో నేటి నుండి రెండవ తారీకు వరకు సార్వత్రిక విద్యాపీఠం వారిచే పదవ మరియు ఇంటర్ ఉదయము మరియు సాయంత్రము నిర్వహించబడును జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్ తెలిపారు. పదవ తరగతిలో 262 మంది విద్యార్థులు ,ఇంటర్మీడియట్ నందు 382 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు (222) & ప్రభుత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లి(160) పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో(262) పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో హాజరు కాబోతున్నారు అని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ మరియు ఏసిజిఈ మండల రవీందర్ రెడ్డి తెలియజేశారు. ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్ లను ముగ్గురు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఒక రూట్ ఆఫీసర్ ని ముగ్గురు సిట్టింగ్ స్క్వాడ్ అధికారులను నియమించినట్లు వారు తెలియజేశారు. సుమారు 35 మంది ఇన్విజిలేటర్లు ఈ పరీక్షలలో పాల్గొననున్నట్లు వారు తెలియజేశారు .సీసీటీవీ కెమెరాల నిఘా మధ్యన ఈ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు వారు తెలియజేశారు. శాంతి భద్రతల పర్యవేక్షణను పోలీసు శాఖ నిర్వహిస్తున్నట్లు అలాగే వైద్యశాఖ వారి సహకారంతో విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా వారికి వైద్య శిబిరాన్ని ప్రతి పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మున్సిపల్ వారి సహకారంతో పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రతను చేయించడానికి సహకారాన్ని కోరినట్లు వారు తెలిపారు పరీక్షా కేంద్రంలో పరీక్షలు నిర్వహించడానికి అన్ని మౌలిఖ సదుపాయాలు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతి పరీక్షా కేంద్రమును అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు అడిషనల్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రములో నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్లకు చీఫ్ సూపరింటెండెంట్ లకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు మండల విద్యాధికారులకు ఒకరోజు శిక్షణను నిర్వహించినట్లు వారు తెలియజేశారు.

ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది

* ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చింది
* పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ దొనికేల రమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతుల వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. పెన్షన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి పాత పెన్షన్లను కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కరెంటు పోయింది, త్రాగునీళ్లు లేవు తాగునీరు రావడం లేదు, నేను మీకు స్థానికుడిని మీకు అందరికీ అందుబాటులో ఉంటా కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఒక పైసా కూడా మాఫీ చేయలేదని అన్నారు. వృద్ధులు వితంతువులకు నెలకు 4000, వికలాంగులకు 6000 పింఛన్, మహిళలకు 2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి దాటవేత ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తామని దగా చేసిందని చదువుకున్న ఆడపిల్లలకు ఉచితంగా స్కూటీలు, విద్యార్థులకు 5 లక్షల విద్య కార్డు, ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఇలా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. అబద్ధపు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ చేసిన మంచి పనులే బిఆర్ఎస్ పార్టీ బలమని కాంగ్రెస్ అబద్ధాలే ఆ పార్టీకి వైఫల్యాలు అవుతాయని స్పష్టం చేశారు. నిరంతరం తను ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. కెసి ఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, స్థానిక జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి, మాజీ ఎంపీపీలు మల్లయ్య, సదానందం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సంగే సొసైటీ చైర్మన్ వేల్పుల కుమార స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కారు దిగి హస్తం గూటికి చేరుతున్న ప్రజాప్రతినిధులు

సంగెం, ఏప్రిల్ 24,(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తర్వాత బిఆర్ఎస్ లో నేతలు ఉండలేకపోతున్నారు. మండలంలో ముఖ్య నేతలంతా కారు దిగుతుండడంతో గులాబీ అగ్ర నేతలు కలవరపాటుకు గురవుతున్నారు. సంగెం మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని పల్లారుగూడ, లోహిత, వెంకటపూర్ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో కొత్త పాత నాయకులను కలుపుకొని పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ కడియం కావ్య గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నామరూపం లేకుండా పోతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ జెడ్పిటిసి, ఎంపీటీసీ గుగులోతు వీరమ్మ, గోపి సింగ్ బద్రి నాయక్, కాపుల కనపర్తి సొసైటీ చైర్మన్ దోమ్మటి సంపత్, దోమ్మటి దర్శనం, చెరుకు యాదగిరి, చేవ్వ రాజకుమార్, వెంకటాపురం గ్రామానికి చెందిన కుమార్ రెడ్డి బాలిరెడ్డి రాజారెడ్డి, శివారెడ్డి శారెడ్డి లు కారు దిగి హస్తం గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగం రమేష్, వర్కింగ్ మండల ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కందగట్ల నరహరి, అచ్చ నాగరాజు, అంజన్ రావు కిషోర్ యాదవ్, విలాసాగారం, వెంకన్న ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోతు రవి, అవినాష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అన్ని వర్గాల మద్దతు మోదీకే

* బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి: దేశంలో కుల, మతాలు ప్రాంతీ య భేదాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకి, భారతీయ జన తా పార్టీకి మద్దతు పలుకుతున్నారని బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆ యన మొగుళ్ళపల్లిలో విలేకరులతో మాట్లాడారు. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందన్నారు. మోదీ ఆర్థిక విధానాలు, చేపట్టిన సంస్కరణల ఫలితంగానే దేశం ఇవాళ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో ఎదిగిందన్నారు. మరికొద్ది రోజుల్లోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడానికి మోదీని మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఆరూరి రమేష్ ను గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించొచ్చని నిశిధర్ రెడ్డి ప్రజలకు సూచించారు.

ప్రజాస్వామ్యం-నియంతృత్వం మధ్య జరిగే ఎన్నికలివి

* కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు



మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24ప్రజాజ్యోతి: దేశంలో ప్రజాస్వామ్యానికి, ని యంతృత్వానికి జరుగుతున్న యుద్ధమే జరగబోయే లోక్ సభ ఎన్నిక ల సమరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు అన్నారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. బిజెపికి టీం లీడర్ నరేంద్ర మోదీ మాత్రమే ఉన్నాడని, కాంగ్రెస్ కు రాహుల్ గాంధీతో పాటు కూటమి రూపంలో అతిపెద్ద ఇండియా టీమే ఉంద న్నారు. మొదటి దశ ఎన్నికల అనంతరం మోదీ వెన్నులో వణుకు పుడుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆస్తులన్నీ ము స్లింలకు పంచుతారన్న మోదీ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమో టోగా తీసుకోవాలన్నారు. పంచ్ న్యాయ్, కులగణన వంటివి బిజెపికి రుచించడం లేదని మండిపడ్డారు. బిజెపి లీడర్లది ఫ్యూడల్ మెంటా లిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముని ఫోటో తప్ప మోదీ ఫోటోల తో బిజెపి ప్రచారం చేయడం లేదన్నారు. మోదీ మతతత్వవాది అని..రాహుల్ గాంధీ మానవతావాది అన్నారు. వరంగల్ కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండండి

* మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి: వేసవికాలంలో సంభవించే అ గ్ని ప్రమాదాల పట్ల రైతులు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వేసవికా లంలో భానుడి ప్రతాపం విలయతాండవం చేస్తుండడంతో..ఎండలు మండిపోతున్నాయని, కాగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గాని, సిగరెట్, బీడీలను అంటు పెట్టుకొని అగ్గిపుల్లలను ఆర్పీ వేయకుండా అజా గ్రత్తగా పారవేయడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సహాయ, సహకారాలు అందించుకో వాలని సూచించారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదం వలన తాను అధికారులు మేల్కొన కపోతే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని ధర్మన్న తెలిపారు.

ఎన్. సీ.సీ తో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

* ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి: పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ నందన్ కందూరి ఆదేశంతో మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్. సి సి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల ఎన్సిసి కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారముA" కోర్సు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ రెండేళ్ల శిక్షణలో దేశభక్తి ,ఆయుధాల వినియోగం, డ్రిల్లు, జీవన నైపుణ్యాలు,మ్యాప్ రీడింగు, శారీరక, మానసిక అభివృద్ధి చెందినట్లు శిక్షణను ఇవ్వడం జరిగిందని విద్యార్థులకు ఎన్ సి.సి తో క్రమశిక్షణ, దేశభక్తి ,శారీరక ,మానసిక ,అభివృద్ధితో పాటు విద్యా, ఉద్యోగాలలోను, ఉన్నత చదువులు చదువుటకు, రిజర్వేషన్ సౌకర్యం కలదు. అందువల్ల విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని, మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హవాల్దారు ఉమేష్ పాస్తే, హవల్దార్ దాదా పీర్ ముళ్ళ లు, సీనియర్ ఎం.డి రజాక్ ,పవిత్ర మేఘన ,రాజ్ కుమార్ ,అక్షిత్, ఆకాష్ , అఫ్రోజ్, సిద్దు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పరామర్శ

చిట్యాల(ప్రజా జ్యోతి)ఏప్రిల్ 24, ఇటీవల చత్తిస్ గడ్ రాష్ట్రం లోని కాంకేడ్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన చల్లగరిగ గ్రామవాసి సిరి పెల్లి సుధాకర్ ఆలియాస్ శంకర్ కుటుంబాన్ని బుధవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి శంకర్ తల్లి రాజపోచమ్మను ఓదార్చి చిత్రపటానికి పూలమాలలు వేశారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

చిట్యాల(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 24, బుధవారం వెలువడ ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న మాధురి463/470 అలాగే ద్వితీయ సంవత్సరం చదువుతున్న అజయ్978/1000 మార్కులు సాధించి జిల్లాలోనే టాపర్ లు గా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ శారదృతి తెలిపారు.

గాంధీ జూనియర్ కళాశాల విద్యార్థుల మార్కుల ప్రభంజనం

భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 24: బుధవారం రోజున బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన పరీక్షా ఫలి తాల్లో భూపాలపల్లికి చెందిన గాంధీ జూనియర్ కళాశాల విద్యా ర్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించా రని కళాశాల కరస్పాండ్ బిల్లా రాజిరెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళితే ప్రథమ సంవత్సరం ఫలితాలను రాష్ట్రస్థాయిలో దేవుల పల్లి అనుష 470 మార్కులకు గాను 465 మార్కులు సాధిం చారు. అలాగే గోలి రాహుల్ రెడ్డి 453, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో శ్రీ చందన వెయ్యి మార్కులకు గాను 960, మంద సాయి చరణ్ 950, బైపీసీ విభాగంలో సిహెచ్ భీమాశంకరం 987 మార్కులు సాధించారు. ఇంతటి ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థులకు కళాశాల కరస్పాండ్ బిల్లా రాజిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఫలితాలు సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ యూత్ కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24ప్రజాజ్యోతి : మండలంలోని వేము లపల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ కమిటీనీ యువజన కాంగ్రె స్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్షు లు నగునూరి రజనీకాంత్ గౌడ్ మండల యూత్ వర్కింగ్ ప్రెసి డెంట్ మేరుగు సురేష్ గౌడ్ తెలిపారు గ్రామ కమిటీ అధ్య క్షులుగా కొత్తూరి రాజబాబు,ఉపాధ్యక్షులుగా గుత్తికొండ వెంక టేష్,ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి బలరాం, కోశాధికారిగా పెంట తిరుపతి, ప్రచారకార్యదర్శిగా పాండవుల రంజిత్, కార్యదర్శులుగా మోటపోతుల బిక్షపతి తదితరులను ఎన్నుకున్నట్ల సురేష్ గౌడ్ తెలిపారు.

మైనార్టీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఏప్రిల్ 24: బుధవారం రోజు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మైనారిటీ జూనియర్ కళాశాల భూపాలపల్లి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి మైనార్టీ విద్యార్థులు జిల్లా మరియు రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ఉత్తమ మార్కుల సాధించారని కళాశాల ప్రిన్సిపల్ తాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఇట్టి ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి. రాజకుమార్ 960, ఏ మల్లికార్జున్ 957, అబ్దుల్ ఫైసల్956,బి. సాత్విక్ క్ 953 మార్కులు, బైపీసీ విభాగంలో ఎండి ఫారూఖ్ బేగ్ 930 ,మార్కులతో పాటుగా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ విభాగంలో440 మార్కులకు ఎం. సాయి తేజ432, ఎండి సాబీర్ భాష 424, ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు ఎండి వసీ హామ్మద్450, ఎస్ వివేక్ 447, ఎండి రఫీ 432 మార్కులు సాధించారు. ఈ విధంగా ప్రభుత్వ కళాశాలలో చదివి ఇలాంటి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ తాటి వెంకటేశ్వర్లు తెలిపారు.

మట్టిలో మాణిక్యం షేక్ అఫ్రిన్..

-ఇంటర్ పరీక్షా ఫలితాల్లో సీఈసి విభాగంలో 466 మార్కులు

నిడమానూరు,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):ే ఎదరికం మూలంగా చదువు ఆగిపోతుందన్న ఓ హృదయానికి సంకల్పము నెరవేరింది.నాలుగేళ్ళుగా ఓ విద్యార్థిని చదువుల కోసం చేసిన సహాయంతో ఫలితాన్నిచ్చింది . తను గొప్పగా చదువగలనని నిరూపించి ఆ విద్యార్థిని అందరిని అబ్బురపరిచింది.నేడు విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో సీఈసి విభాగంలో 475 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తన ప్రతిభను చాటింది.నల్గొండ జిల్లా ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం,షాక్ అజీజా బేగం దంపతుల కుటుంబంలో షేక్ అఫ్రిన్ మట్టిలో మాణిక్యంలా జన్మించింది .పేద కుటుంబానికి చెందినదైన చిన్నప్పటి నుండి చదువులో చురుకుగా ఉండేది.ఐతే ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం అదే గ్రామానికి చెందిన డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా 8వ తరగతి నుండే ఆమె



చదువుల బాధ్యతను డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి తీసుకున్నారు.అప్పటి నుండి కష్టపడి చదువి 8,9,10 వ తరగతుల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించింది . అటు ఐఏఎస్ కావాలన్నా ఆమె కల సాకారం చేయడానికి డీఎస్పీ వేణుగోపాలరెడ్డి ఓ

కార్పొరేట్ కాలేజీలో చేర్పించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలోనే తాను అనుకున్న లక్ష్య సాధన దిశగా ఆ అమ్మాయి అడుగులు వేసింది.475 గాను 466 మార్కులు సాధించింది.ఇలా పేదరికంలో ఉన్న ప్రతిభ గల వారికీ వెన్ను తట్టి ప్రోత్సహిస్తే వాళు ్ ఏమైనా సాధించొచ్చన్న దానికి ఉదాహరణగా షేక్ అఫ్రిన్ నిలిచింది. చదువుల తల్లిని ప్రోత్సహించిన డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డిని అభినందించక తప్పదు.డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి ప్రోత్సాహాన్ని అదర్శముగా తీసుకోని ఆర్థిక బలమున్న వాళ్ళు ఇలా ఎందరినో ఆదుకునే అవకాశం ఉంది..అది జరిగితే ఎందరో మట్టిలో మాణిక్యాలు బయటకొస్తారు.

-అఫ్రిన్ ప్రతిభ హర్షణీయం -నూకల వేణుగోపాల్ రెడ్డి

ఐఏఎస్ కావాలన్నా లక్ష్యంతో ముందుకు వెళ్తున్న అఫ్రిన్ ఇంటర్ ఫలితాల్లో మొదటి సంవత్సరం గొప్పగా రాణించడం ఆనందంగా ఉందని డీఎస్పీ నూకల వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు.4 ఏళ్లుగా అఫ్రిన్ చురుకుతనాన్ని గమనిస్తున్న ఆమె లక్ష్యం తప్పక నెరవేరుతుంది.అఫ్రిన్ మరింత రాణిస్తూ అనుకున్న లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్ళాలి అందుకు నా తోడ్పాటు ఉంటుందని డీఎస్పీ నూకల వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి మార్కులతో 'ఆదర్శ విద్యార్థుల' ప్రభంజనం

-ఇంటర్ ఫలితాలలో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

నిడమనూరు,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శకళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పాశం ఝాన్సీ 1000మార్కులకు గాను 955 మార్కులు సాధించింది.అదేవిధంగా బండారు శ్రావణి1000మార్కులకు 927మార్కులుసాధించారు.బైపిసి విభాగంలో చుక్క అంజలి 1000మార్కులకు గాను 886 మార్కులు సాధించింది.అదేవిధంగా సీఈసీ విభాగంలో షేక్ ఫయాజ్ 1000మార్కులకు 674 మార్కులు సాధించారు.అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలల్లో ఎంపీసీ విభాగంలో జిల్లేపల్లి ప్రమోద్470మార్కులకు గాను 465 మార్కులతో పాటు రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు సాధించాడు .కొక్కు విగ్నేష్ 470మార్కులకుగాను 459మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. బైపిసి విభాగంలో గణపురం నందిని440మార్కులకు గాను 393మార్కులు సాధించాడు.ఎంఈసి విభాగంలో కొమ్మగోని రేణుక 248/500 మార్కులు సాధించింది. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులను అధ్యాపకులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ .రంజిత అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ సరస్వతీ విద్యార్థుల ప్రతిభ.

రాజపేట ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రాజపేట మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు.
ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో

గర్దాస్ సాయి దీపక్ 932/ 1000మార్కులు, సెకండ్ ఇయర్ బైపిసిలో గుండ్లపల్లి శ్రావణి 945/1000 మార్క్ లు , సీఈసీ లో కోడెల స్పందన.670/1000 మార్కులు, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో యే మ్మ నందిని 392/470 , బైపిసిలో బొబ్బిలి స్రవంతి 350/440, సీఈసీ లో గుర్రం కావ్య 300/500 మార్కులు సాధించారని. తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, అధ్యాపకులు పాండు ,కృష్ణ ,లావణ్య, కర్ణాకర్, శ్రీను, అనిల్, నగేష్ ,ప్రకాష్, రవి, శ్రవణ్ కుమార్ తదితరులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థుల అద్భుత ప్రతిభ.

బై పీ సీ లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు, ఎం పీ సీ లో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించిన ఎన్ ఆర్ ఎస్ విద్యార్థులు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు.

కోదాడ టౌన్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బై పీ సీ విభాగంలో కాలేజ్ కు చెందిన భట్టు శిరీష శ్రీ 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఆమెతో పాటు కాలేజ్ కు చెందిన బి. లక్ష్మీపార్వతి 433 మార్కులు, పల్లవి 431 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకులు పొందారు. ఎం పీ సీ విభాగంలో కాలేజ్ కు చెందిన గాయత్రి 466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగవ ర్యాంకు, పీ వీ ఎన్

మణికంఠ, గజ్జి వైష్ణవి 465 మార్కులు, హారిక, జీవన్ రాజ్ రెడ్డి, ప్రవల్లిక,హేమశ్రీ లు 462 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ వేణుగోపాల్ లు తెలిపారు. తమ కాలేజ్ ను స్థాపించిన మొదటి సంవత్సరం లోనే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కాలేజ్ నిర్వహణలో ఎన్ని అవరోధాలు ఎదురైనా విద్యార్థులకు కావల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశామని , విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి అద్భుతమైన ఫలితాలు సాధించారని వారు అన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను యాజమాన్యం తో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో రేస్ ప్రభంజనం...

ఎంపీసీ విభాగం నందు స్టేట్ నాలుగవ ర్యాంకు సాధించిన ఇద్దరు విద్యార్థులు...

కోదాడ టౌన్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) కోదాడ: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన రేస్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కాలేజ్ కు చెందిన జె .ఓజస్వి 470 మార్కులకు 466 మార్కులు సాధించి రాష్ట్రంలోనే నాలుగవ ర్యాంకు సాధించింది.ఈ.సన్నీ సైతం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రంలోనే నాలుగవ ర్యాంకు సాధించింది. ఎంపీసీ విభాగంలో డి కీర్తన రెడ్డి 440 మార్కులకు 426 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకు సంపాదించింది. సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో సైతం ఎంపీసీ విభాగం నందు

నెల్లూరు స్రవంతి 1000 మార్కులకు 984 రెడ్డి శ్రీ నిత్య 1000 మార్కులకు 984 నవ్య శ్రీ 1000 మార్కులకు 983 లావణ్య 1000 మార్కులకు 981 బైపీసీ విభాగం నందు 1000 మార్కులకు 979 సాధించారు.విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జేఈఈ మెయిన్స్ జేఈఈ అడ్వాన్స్ ఐఐటి పరీక్ష ఫలితాలలో సైతం కళాశాల ఉత్తమ ప్రతిభ కనబరిచిందని గుర్తు చేశారు. రాబోవు ఫలితాలు సైతం మంచి ప్రతిభ కనబరిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ తో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

నాంపల్లి,ఏప్రిల్,24(ప్రజాజ్యోతి): మండలంలోని దామెర గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పూజారుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలు, పెద్దలు కలిసి రథోత్సవం లాగారు.

భక్తులు స్వామి వారికి కట్న కానుకలు సమర్పించి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు ,ఆటపాటలతో అలరించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి తల్లోజు నరసింహ చారి, స్థానిక ఎస్సై బి లచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ దామర యాదగిరి, పోలగోని శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్ భక్తుల వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు దామర ఉత్తరయ్య, కడారి పెద్దులు, మమత రాజశేఖర్, బచ్చనబోయిన శంకర్, కోనేటి ఎల్లయ్య, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, గిరి,లక్ష్మణ్, నాగార్జున, ఆంజనేయులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

97 శాతం ఉత్తీర్ణత సాధించిన సర్వేల్ ప్రభుత్వ గురుకుల కళాశాల

- ఎంపీసీలో జయంత్ కు 987 మార్కులు
- బైపీసీలో రవీందర్ కు 986 మార్కులు
- ఎం ఇ సి లో వికాస్ కు 972

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డ్ ఇవాళ ఏ వారం బుధవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో సంస్థాన్ నారాయణపురం మండలం

లోని సర్వేల్ ప్రభుత్వ గురుకుల కళాశాల విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించారు. 152 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గాను 148 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విభాగంలో మంగ జయంత్ 987 మార్కులు సాధించాడు. ఇతను ఇదే మండలంలోని గుజ్జ గ్రామ వాసి. బైపిసి విభాగంలో ఏ రవీందర్ 986 మార్కులు సాధించాడు. ఎం ఇ సి విభాగంలో వి వికాస్ 972 మార్కులు సాధించాడు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ముగ్గురు విద్యార్థులు కే నిరంజన్, వి తేజ చారి, పి లోకేష్ లు 466 మార్కులను సాధించారు. బైపీసీ విభాగంలో ఇద్దరు విద్యార్థులు టి విక్రమ్, పి అజయ్ కుమార్ లు 434 చొప్పున మార్కులు సాధించారు. ఎం ఇ సి విభాగంలో ఉదయ వెంకట సత్య కార్తీక్ 487 మార్కులు సాధించాడు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ గురుకుల కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ విద్యార్థులను అభినందించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో 967 మార్కులు సాధించి బత్తుల భవ్య శ్రీ కళాశాల టాపర్ గా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 157 మంది విద్యార్థులకు గాను 64 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణతను సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులలో 153 మందికి గాను 40 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి ప్రకటించారు. ఇక మండల కేంద్రంలోని మోడల్ కాలేజ్ లో ఫలితాలు నిరాశకు గురిచేశాయి. 19 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గాను కేవలం 35 మంది మాత్రమే ఉత్తీర్ణతరం సాధించారు. ఎంపీసీ విభాగంలో ముగ్గురు విద్యార్థునులు కే రూప శ్రీ 942, కే భవాని 898 మార్కులను ఎంపీసీవి భాగంలో సాధించగా, కావేరి ఎం ఇ సి లో 922 మార్కులు సాధించింది.

కొండమల్లేపల్లి జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షుడిగా మౌలానా నజీర్ ఖాస్మి

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి : కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ మత పెద్ద మౌలానా నజీర్ ఖాస్మి జమియాత్ ఉలేమా ఎ హింద్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడిగా ఐదోసారి ఏకగ్రీవంగా

ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమియాత్ ఉలేమా ఎ హింద్ నవంబర్ 1919 సంవత్సరంలో ప్రారంభం అయ్యిందని ఈ సంస్థ 105 సంవత్సరాల క్రితం ముస్లిం సమాజాభివృద్ధి కొరకు స్థాపించారన్నారు భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాయుత స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రారంభించిందని దాని ప్రస్తుత ఉద్దేశ్యం భారతీయ ముస్లిం సమాజ అభివృద్ధి భారతీయ సున్నీ ముస్లిం పండితుల మండలి అని అన్నారు జమియాత్ ఉలేమా ఎ హింద్ టెర్రరిజం, ఉగ్రవాదానికి పూర్తి వ్యతిరేకమని ఈ సంస్థ కార్యకలాపాలు ముస్లిం సమాజ అభివృద్ధి కొరకు, భారత రాజ్యాంగానికి లోబడి ఈ సంస్థ కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు ముస్లిం సమాజం విద్య, వైద్య, ఆర్థిక, సామాజిక రంగాలలో చైతన్యం సాధించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

త్రిపురారం,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):ే తిపురారం మండలం కొణతాలపల్లి గ్రామంలోనూతన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం,శ్రీ సీతారామసమేత

లక్ష్మణ ,ఆంజనేయ, ద్వారపాలకుల ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గ్రామ తాజా,మాజీ సర్పంచ్, గ్రామస్థులు ఆహ్వానం మేరకు కొణతాలపల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి , నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ లు హాజరై స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పృథ్వీ రెడ్డి,కొణతాల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నామిరెడ్డి సంతోష్ రెడ్డి, సందీప్ రెడ్డి, రమణారెడ్డి,నిడమనూరు పిఏసియస్ డైరెక్టర్ కేశ బోయిన జానయ్య గౌడ్, పాండు రంగారెడ్డి, గ్రామస్థులు,భక్తులు,తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

చిలుకూరు : ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి) మండలంలోని నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ దేవాలయంలో కనకదుర్గమ్మ అమ్మవారు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి నవగ్రహ, జీవ ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, బంధుమిత్రులతో గ్రామం కిలకిలలాడింది.

వేసవిలో పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

చిలుకూరు పశు వైద్యశాలలో రైతులకు సూచనలు అందజేస్తున్న పశు వైద్యాధికారి వీరారెడ్డి

చిలుకూరు : ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)

వేసవిలో పశువుల పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పశు వైద్యాధికారి వీరారెడ్డి అన్నారు. బుధవారం చిలుకూరు పశువైద్యశాలలో రైతులకు వేసవిలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో పశువులకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు. పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్ఓ మల్లికార్జున బాబు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 24

తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి , కృష్ణాజివాడ లో రెండు రోజులలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాణ్యతా ప్రమాణాల కనుగుణంగా ధాన్యంలో తేమ శాతం లేనందున, హమాలీల కొరత వల్ల కేంద్రాలు ఏర్పాటు చేయడం కాస్త

ఆలస్యమైందని, గురు, శుక్రవారాలలో కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. సంతాయి పేట లో నేడు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, నందివాడ లో ధాన్యపు రాసులు వచ్చిన వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని అన్నారు. కాగా సోమారం, తాడ్వాయి, దేమికలాన్ , కారద్ పల్లి గ్రామాలలో ఇంతవరకు ధాన్యపు రాసులు రానందున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలేదని, కేంద్రాలకు వడ్లు వచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని మల్లికార్జున్ బాబు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు అందజేత

మాచారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24.

బుధవారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆమా రాజవ్వ

ఏంగులు మనుమరాలు వివాహానికి లక్ష్మీ నరసింహ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముత్యాల నరసింహరెడ్డి పుస్తె మట్టలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద అమ్మాయికి పుస్తె మట్టలు ఇచ్చినటువంటి నరసింహారెడ్డి కి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీ మల్లారెడ్డి మరియు ఐలయ్య శ్రీనివాస్ రమేష్ బాబు చంద్రయ్య శ్రీకాంత్ సురేందర్రెడ్డి మరియు అమ్మాయి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది,

జహీరాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జండా ఎగరవేస్తం

కామారెడ్డి జిల్లా, ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 24

బుధవారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ఎల్లారెడ్డి ఏప్రిల్- 24(ప్రజా జ్యోతి)

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేని యెడల చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై బొజ్జ మహేష్ హెచ్చరించారు. బుధవారం ఎల్లారెడ్డి మండల పరిధిలో ఎల్లారెడ్డి, కామారెడ్డి ప్రధానరహదారిపై సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరైతే వాహనదారులు మోటార్ వాహన చట్టం ను అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వ్యక్తులతో పాటు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్ లు విధించి వారికి కౌన్సిల్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు. అలా కాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహేష్, అక్బర్, సిద్దు ఉన్నారు.

ఏప్రిల్ 25 నుంచి మే 8 వరకు ఓటర్ స్లిప్పుల పంపిణీ

–జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25

కామారెడ్డి ఏప్రిల్ 25 నుంచి మే 8 వరకు జిల్లాలోని ఓటర్లకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు పార్లమెంట్ ఎన్నికల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటు వేసేందుకు ఓటర్లు ఆధార్ కార్డు, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధి హామీ కార్డు వంటి వాటిలో ఒక దానిని తప్పనిసరిగా తీసుక వెళ్లే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించాలని చెప్పారు. పోలింగ్ స్టేషన్ వివరాలు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, సభలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ముందస్తుగా అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జనవరి 23 నుంచి ఏప్రిల్ 15 వరకు మూడు నియోజకవర్గాల్లో 6007 మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జుక్కల్ నియోజకవర్గం లో1815, ఎల్లారెడ్డిలో 1798, కామారెడ్డిలో2394 మంది యువతీ, యువకులు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. 18

నుంచి 19 ఏళ్ల యువతి యువకులు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, కాశీంఅలీ, నరేందర్, ఎన్నికల విభాగం అధికారులు అనిల్ కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాలలో రూ.70 కోట్ల రూపాయలు జమ

–జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 24.

కామారెడ్డి జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాలకు గాను 264 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 14,331 మంది రైతుల నుంచి 89,244 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని

కొనుగోలు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు అన్నారు. కామారెడ్డి మండలం గర్గుల్, రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామాల్లోని దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 196.61 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.70 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతులకు డబ్బులు సకాలంలో అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తాగునీటి వసతి అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. వసతులు బాగున్నాయని రైతులు తెలపడంతో ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానంద్, అడ్డూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం సీఈఓ బైరయ్య, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిలో బీఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డిలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శేట్కర్ గెలుపు కోసం అను కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ %% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పతనం కావడం ఖాయమన్నారు. అనంతరం ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ...కాంగ్రెస్ కు బీఆర్ఎస్ పోటీ కాదని, కేవలం బీజేపీ పార్టీనే కాంగ్రెస్ పార్టీకి పోటీ అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త కాకుండా అందరూ కలిసి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 50వేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ, గురుకుల విద్యార్థులు ప్రభంజనం

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 24,(ప్రజా జ్యోతి)

రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో, ఎల్లారెడ్డి పట్టణంలోని ఆదర్శ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్స్ పి.సాయిబాబా, క్రాంతి కృతామూర్తి లు తెలిపారు. ఆదర్శ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థినీలు ఎస్.హర్షిత 945/1000 (ఎంపిసి), హబీబా మదిహ 922/1000 (బై పి సీ), అమ్రిత 816/1000 (సి ఈ సీ), లో అత్యధిక మార్కులు సాధించి టాపర్ లు గా నిలిచారు. ప్రథమ సంవత్సర పరీక్షల్లో ఎం.శ్రీ అర్చన 443/470 (ఎం.పీ. సి), దిల్ నాజ్ 417/440 (బై.పీ. సి), అర్. స్రవంతి 298/480 (సి.ఈ. సి), అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర పరీక్షలకు 121 మంది పరీక్షలు రాయగా 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. (46 శాతం), ప్రథమ సంవత్సర పరీక్షలకు 115 మంది విద్యార్థులు రాయగా 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై య్యారు (38 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పి. సాయిబాబా తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్.సచిన్ 907/1000 (ఎం.పీ. సి), ఆర్. వంశీ క్రిష్ణ 914/1000 (బైపిసి), మార్కులు సాధించి టాపర్లు గా నిలిచారు. ప్రథమ పరీక్షల్లో ఎస్.ప్రకాశ్ 428/470 (ఎం.పీ. సి), కె. భాను చందర్ రెడ్డి, 403/440, మార్కులు సాధించి టాపర్లు గా నిలిచారు. ద్వితీయ లో మొత్తం 56 మంది పరీక్షలు రాయగా 41 మంది ఉత్తీర్ణులు అయ్యారు. (73.21 శాతం), ప్రథమ లో 71 మంది పరీక్ష రాయగా 46 మంది ఉత్తీర్ణులు అయ్యారు (64.78 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ క్రాంతి కృతామూర్తి తెలిపారు. ఆదర్శ, సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ద్వితీయ, ప్రథమ సంవత్సర ఫలితాల్లో టాపర్లు గా నిలిచి కళాశాలకు మంచి పేరు తెచ్చిన

విద్యార్థులకు ప్రిన్సిపాల్ లు సాయిబాబా, క్రాంతి కృతామూర్తి లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ విద్యార్థి డి. వికాస్ (ఎంపీసీ) 746/1000, ఎం.భార్గవి (బైపీసీ) 680/1000, ఎం.సురేష్ , డి.రాకేష్ (సి.ఈ. సి) 559/1000 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో జి.గిరిధర్ (ఎంపీసీ) 356/470, ఎం. వెన్నెల (బైపీసీ) 316/440 (ఎంపీసీ) 316/470, పీ.నందిని (సి .ఈ. సి) 398/480 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ హేమచంధర్ తెలిపారు.

నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

–కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గొల్లపల్లి లక్ష్మా గౌడ్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24

రామారెడ్డి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు , కార్యవర్గ సభ్యులకు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ లకు,అనుబంధ సంఘాల అధ్యక్షులకు కార్యవర్గ సభ్యులకు,బూత్ ఇంచార్జి లకు,సీనియర్ కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా తెలియచేయునది ఏమనగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 5:00 గం లకు రామారెడ్డి టౌన్ లో బైక్ ర్యాలీ కలదు కావున కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు బైక్ ర్యాలీ తో భారీ సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ ని విజయవంతం చేయగలరని పత్రిక ముఖంగా తెలిపారు.

మాల్తుమ్మెద ఉద్యానవనక్షేత్రంలో మామిడి తోట వేలంపాట

నాగిరెడ్డిపేట ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)

నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద ఉద్యానవనక్షేత్రంలో జిల్లా ఉద్యానవన అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి సమక్షంలో మామిడి తోట వేలం పాట

బుధవారం నిర్వహించారు. వేలంపాటలో 07 మంది వేలంపాటదారులు పాల్గొన్నారు. ఖాతాకాసిన 100 మామిడి చెట్లను వేలంపాట నిర్వహించగా ఎల్లారెడ్డికి చెందిన గొరెబాయి ఒక్క లక్ష 37 వేల రూపాయలకు మామిడి చెట్లను దక్కించుకోవడం జరిగిందని మండల ఉద్యానక్షేత్రధికారి రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ శేఖర్, మండల ఉద్యానక్షేత్రధికారి లోకేష్, విత్తన క్షేత్ర విస్తరణ అధికారి శ్యామ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్ 1 బుల్లోరా పట్టుకున్న మద్నూర్ ఎస్సై

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24

బుధవారం రోజు రాత్రి 12 గంటల సమయం ఎలాంటి అనుమతులు

లేకుండా ఖతగావ్ గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను మరియు ఒక బుల్లోరా ను దొతి శివారు లో పట్టుకోవడం జరిగింది. అక్రమంగా తరలిస్తున్న ఖతగావ్ కి చెందిన ఆరుగురు వ్యక్తులు మరియు మహారాష్ట్ర కి చెందిన ఒకరి పై కేసు చెయ్యడం జరిగిందని మద్నూర్ ఎస్సై తెలిపారు.

కొండగట్టుకు బయలుదేరిన ఆంజనేయస్వాములు

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24

జుక్కల్ మండలకేంద్రంలో హనుమాన్ మాలాధారణ వేసిన స్వాములు తమ 41 రోజుల కఠోర దీక్ష అనంతరం బుధవారం నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా

మూల్యాల మండలంలోని ప్రసిద్ధిగాంచిన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి హనుమాన్ స్వాములు ఇరుముడితో స్వామి దర్శనానికి బయలు దేరారు, దీంతో జుక్కల్ మండలకేంద్రం ఆంజనేయస్వామి నామస్మరణతో మార్మోగింది. మండలకేంద్రానికి చెందిన ప్రజాప్రతినిధులు,భక్తులు,కుటుంబ సభ్యులు స్వములకు భజన కీర్తనలతో గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. కొండగట్టు బయలుదేరినవారిలో యాదవ్ గురుస్వామి,రామస్వామి, బాలాజీ స్వామి,బాజు స్వామి,మాల్గొండస్వామీ,రాం గొండస్వామి తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట సతీమణి

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24

జుక్కల్ మండలం కౌలాస్ గ్రామవాసి సీనియర్ జర్నలిస్ట్ బోడ సాయిలు గారి కుమారుడు బోడ వెంకటేష్ వివాహం సుధ(మౌనిక)తో వారి స్వగ్రామమైన

కౌలాస్ లో అంగరంగ వైభవంగా జరిగింది, ఇట్టి వివాహ మహోత్సవనికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సతీమణి తోట అర్చన హాజరై వధూవరులను ఆశీర్వదించారు,ఈ సందర్భంగా బోడ సావిత్రి సాయిలు ఎమ్మెల్యే సతీమణి అర్చనకు శాలువా పుష్ప గుచ్చం తో సన్మానించారు, ఇతి వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్పత్వర్ వినోద్,యువ నాయకుడు పాకాల వెంకటేశ్ తో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు,పాత్రికేయులు,బంధు మిత్రులు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ఎల్లారెడ్డి ఏప్రిల్- 24(ప్రజా జ్యోతి)

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేని యెడల చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై బొజ్జ మహేష్ హెచ్చరించారు. బుధవారం ఎల్లారెడ్డి మండల పరిధిలో ఎల్లారెడ్డి, కామారెడ్డి ప్రధానరహదారిపై సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరైతే వాహనదారులు మోటార్ వాహన చట్టం ను అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వ్యక్తులతో పాటు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్ లు విధించి వారికి కౌన్సిల్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు.

అలా కాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మహేష్, అక్బర్, సిద్దు ఉన్నారు.

నీలం మధు గెలుపు ఖాయం

* మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు
* నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బుధవారం నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్ రావు, ఆవుల రాజీ రెడ్డి, మదన్ రెడ్డి, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసిని రెడ్డి తో కలిసి మెదక్ పట్టణానికి చేరుకున్నారు. అనంతరం వారందరితో కలిసి సర్వ మత ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మెదక్ కలెక్టరేట్ కు చేరుకుని జిల్లా ఎన్నికల అధికారి, మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మైనంపల్లి హన్మంత్ రావు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా నీలం మధు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని ధీమా వ్యక్తం చేశారు. మెదక్ పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహించిన మహానేత దివంగత ఇందిరాగాంధీ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. గత 25 ఏండ్లుగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ, బీ ఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లు ఈ ప్రాంతాన్ని కేవలం ఆదాయ వనరుగా మాత్రమే మార్చుకుని ప్రజల సంపాదను కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల మోసాన్ని గ్రహించిన మెదక్ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించి పునర్వైభవం తీసుకురావాలని ఫిక్స్ అయ్యారని తేల్చి చెప్పారు. ఇందుకు తార్కాణంగా రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ ను ఉదహరించారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ సర్వ మతాలకు, వారి నమ్మకాలను గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. తార్కాణంగా కొనసాగుతుందన్నారు. భిన్నత్వంలో కాంగ్రెస్ ఏకత్వానికి పాలన కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు స్థానం నుంచి బీసీ బిడ్డనైన తనకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. మెదక్ పార్లమెంటు ఓటర్లంతా పెద్ద మనసు చేసుకుని మీ ఇంటి బిడ్డనైన తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవుల ,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ చైర్మన్ సురేందర్ గౌడ్,జీవన్ రావు,బొజ్జ పవన్, రాగి అశోక్,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా వస్తున్నా ఆశీర్వదించండి

* వెంకన్న సాక్షిగా ట్రస్ట్ ఏర్పాటు చేస్తా
* నామినేషన్ వేసిన వెంకట్రాంరెడ్డి

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి: వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్నా. 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తా ప్రజా సేవకుడిగా వొస్తున్నా ఆశీర్వదించాలని బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కోరారు.సెంటిమెంట్ ఆలయంలో నామినేషన్ పై సంతకాలు చేసిన ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి ప్రజా సేవకోసమే రాజకీయాల్లోకి వొస్తున్నా అంటూ మెదక్ కు బయలు దేరారు.కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి సాక్షి గా ప్రమాణంగా చెబుతున్న గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి తెలిపారు.. బీఆర్ఎస్ సెంటిమెంట్ ఆలయం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని కొనాయపల్లి శ్రీ వెంకటేశ్వరాలయంలో స్వామి వారి వద్ద నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు లతో పాటు మెదక్ పార్లమెంటు ప్రజల ఆశీస్సులతో ఎంపీ అభ్యర్థి గా బరిలో నిలవడం జరిగిందన్నారు..కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డ నాకు రాజకీయ జీవితం ఇవ్వాలని కోరారు..మాట తప్పే మనిషిని కాదని, స్వామి వారి సాక్షిగా ట్రస్టు ఏర్పాటు చేసి యువతీ యువకులకు అండగా నిలుస్తామన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్,పఠాన్ చెరువు, సంగారెడ్డి ఎమ్మెల్యే లు మైపాల్ రెడ్డి, చింత ప్రభాకర్,ఎమ్మెల్సి ఫారుకస్సేన్, బట్టి జగపతి తో కలిసి అభ్యర్థి వెంకట్రాంరెడ్డి జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు.

వృద్ధురాలుకి సహాయం

* బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్ మరియు హుగ్గేల్లి వాసులు

జహీరాబాద్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్) హలీకెడ్ లో నివాసం ఉంటున్న సుశీల భాయ్ అనే వృద్ధురాలు పూణే లో నివాసం ఉంటున్న తన కొడుకు దగ్గర నుండి హలికెడ్ కి వస్తున్న సమయంలో తప్పి పోయి హైదరాబాద్ ఎంజీబీస్ బస్ స్టేషన్ లో కింద పడి గాయాల పాలైన వృద్ధురాలుని రాష్ట్ర పులే అవార్డు గ్రహీత జ్యోతి పండాల్ జహీరాబాద్ లో నివాసం ఉంటున్న తన ఇంటికి తీసుకు వచ్చి ఒక రోజు జ్యోతి పండాల్ ఇంట్లో నే నివాసం ఏర్పాటు చేసి మరుసటి రోజు ఆసుపత్రిలో వైద్యం చేయించి హుగ్గెల్లి లో నివాసం ఉంటున్న ఇద్దరి యువకుల సహాయంతో ఆ వృద్ధ రాలుని హలికెడ్ లో ఉంటున్న తన కూతురి దగ్గరికి పంపించడం జరిగింది. తన తల్లి తప్పి పోయిందన విషయం తెలుసుకున్న కొడుకు చుట్టు పక్కల ప్రాంతాలలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయడం జరిగింది అని మరియు సీసీ టీవీ ఫుటేజ్ లతో సహా గాలింపు చేశామని ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది అని వృద్ధురాలి కుమారుడు వాపోయారు అని జ్యోతి పండాల్ అన్నారు. మా తల్లిని మా వద్దకు చేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని కుటుంబ సభ్యులు అన్నారు అని జ్యోతి పండాల్ పేర్కొన్నారు.

పెట్టుబడుదారుల కోసమే మోడీ ప్రభుత్వం

* బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు
* సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్...

జహీరాబాద్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్)పెట్టుబడిదారుల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేష్ అన్నారు. ఈరోజు శ్రామిక్ భవన్ లో సీఐటీయూ పారిశ్రామిక క్లస్టర్ విస్తృత సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసమే పని చేస్తుందని, కార్మిక చట్టాలను సవరించిన బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను దారి మళ్లించడానికి మత రాజకీయాలు చేస్తోందన్నారు. రైతు వ్యతిరేక వ్య వసాయ చట్టాలను తెచ్చి, వ్యవసాయ రంగాన్ని కార్పోరే ట్లకు కట్టబెట్టేలా కుట్రలు చేసిందని విమర్శించారు. రైతులపై కాల్పులు జరిపించిన హీన చరిత్ర బీజేపీ మూటగట్టుకుందని అన్నారు. కార్మికులకు ఉన్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్పు చేసి కార్మికుల హక్కులను హరించా రని అన్నారు. జీఎస్టీలో రాష్ట్రాల వాటాను తగ్గించారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడు తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తూ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తు న్నారని ఆయన విమర్శించారు. ఇన్ని దారుణాలకు పాల్పడుతున్న బీజేపీని ఇంటికి సగనంపాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, వివిధ పరిశ్రమల సీఐటీయూ నాయకులు నర్సయ్య, సందీప్ రెడ్డి, నారాయణ, బాల్ రాజ్, నరేశ్, సురేష్, శ్రీకాంత్, లక్ష్మన్, తదితరులు ఉన్నారు.

నేడు జరగనున్న నీలం మధు రోడ్ షోను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24 కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గురువారం రోజున మండల కేంద్రమైన కౌడిపల్లి లో నిర్వహించనున్న రోడ్ షో ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తెలిపారు బుధవారం రోజున మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ గురువారం రోజున కంచనపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ర్యాలీ ప్రారంభించి మండల కేంద్రమైన కౌడిపల్లి లో రోడ్ షో నిర్వహించడం జరుగుతుందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్షోను విజయవంతం చేయాలన్నారు మెదక్ ఎంపీ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల అభ్యర్థి బీసీ బిడ్డ నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు కార్యకర్తలందరూ కృషిచేసి నీలం మధు గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని మదన్ రెడ్డి తెలిపారు సమావేశంలో ప్రముఖ నాయకులు నరసింహారెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి శివ ఆంజనేయులు చంద్రం దుర్గ గౌడ్ దొంతుల దుర్గయ్య బుజరంపేట మల్లేశం రాజు సత్యనారాయణ సంతోష్ మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఉమ్రా మక్కా తీర్థయాత్ర వెళ్తున్న వారికి సన్మానించిన ఎమ్మెల్యే

ఝరాసంగం, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్) ఝరాసంగం గ్రామం నుండి ఉమ్రా మక్కా తీర్థయాత్ర చేయడానికి వెళ్తున్న బషీర్ సహబ్ ను జహీరాబాద్ శాసనసభ్యుడు కొనిటి మాణిక్ రావు డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పటేల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశం మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ సన్మానించారు. తమ గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని పూజించిమని కోరడమ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ గ్రామ అధ్యక్షుడు ఎజాస్ బాబా వార్డ్ మెంబర్ సజాహుద్దీన్ గ్రామ యువ నాయకుడు సద్దాం హుస్సేన్ మరియు తోఫీక్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ్ జిల్లా జనరల్ సెక్రెటరీ నియమకం

* పత్రాలు అందజేసిన బిజెపి నాయకులు

జహీరాబాద్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 65 నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న మంగళవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచన మేరకు జిల్లా మోర్చ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కి కిసాన్ మోర్చ్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నన్ను నమ్ముకుని కిసాన్ మోర్చ్ జిల్లా జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు ఇచ్చినందుకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డికి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ కు, ప్రబారి గంగిరెడ్డి కు, పైడి ఎల్లారెడ్డి కు అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపు తున్నాను. ఈ బాధ్యతలు నాపై ఇచ్చిన పెద్దలకు సార్ జహీరాబాద్ పార్లమెంట్ బి బి పాటిల్ మూడోసారి ఎంపిక గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలం ముఖ్య నాయకులు శక్తి కేంద్రం ఇంచార్జ్ భుత్ అధ్యక్షుల సమావేశం

జహీరాబాద్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్) బుధవారం న్యాల్ కల్ మండలంలోని ఎస్ ఎస్ వి గార్డెన్ లో బీజేపీ మండలం అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ మండలం ఇంచార్జ్ నౌబాద్ జగనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మండలం కమిటీ మరియు భూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జి మరియు సీనియర్ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా జిల్లా అధ్యక్షురాలు శ్రీ గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి మాజీ డి సి సి చేర్మెన్ జైపాల్ రెడ్డి, ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు కోసం అందరు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కమిటీ సభ్యులు రాహుల్ పలింకార్ మల్లేష్ శ్రీకాంత్ భీమ్ యాదవ్ గోపాల్ రాము ముదిరాజ్ రాహుల్ సంతోష్ పాటిల్ సతీష్ గుప్తా పాండురంగ రావు పాటిల్ బస్వారాజ్ పాటిల్ శ్రీనివాస్ రెడ్డి శివాజీ రావు పాటిల్ ధనజీ పాటిల్ మోహన్ రెడ్డి పూర్మ శ్రీనివాస్ రెడ్డి సచిన్ నర్సప్ప మల్లప్ప సిద్ద రెడ్డి గుండు పాటిల్ శివశర్నప్ప అరవింద్ చౌహాన్ సంజు మల్లికార్జున్ భుత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జ్ లు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి లో బిజెపి నాయకుల ప్రచారం

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 24 మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బుధవారం రోజున మండల బిజెపి అధ్యక్షుడు రాకేష్ జిల్లా నాయకులు రాజేందర్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి కావడం తథ్యమన్నారు మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ప్రచార కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బెస్తశాఖయ్య షేకులు యాదవ్ కృష్ణ రాజు నర్సింలు బుజరంపేట మాజీ సర్పంచ్ లచ్చ నాయక్ రాజు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా అభ్యర్థి మహమ్మద్ యాకూబ్ నామినేషన్

జహీరాబాద్, ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఝరాసంగం మండల మేదపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. యాకూబ్ తో పాటు నర్సింలు మొహమ్మద్ మజార్ కలిసి జిల్లా రిటర్నింగ్ అధికారి పల్లూరు క్రాంతి నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన జడ్పిటిసి

శివ్వంపేట ప్రజాజ్యోతి:శివంపేట మండల కేంద్రంలోని పెద్దగోని భాస్కర్ స్వరూప ల పెద్ద కూతురు వివాహానికి,జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ద్వారా పుస్తె మెట్టెలు, 5000 రూపాయలు నగదు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బాసంపల్లి రామా గౌడ్,పెద్దగోని హరి శంకర్ గౌడ్, దొడ్లే అశోక్,పంబాల భూమేష్,నటరాజ్ గౌడ్,బసంపల్లి సుదర్శన్ గౌడ్,ఈసారపు శోభన్ గౌడ్,కొత్తపేట లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

రైతులు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి

-వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి

మర్కూక్ ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి) వేసవి కాలంలో లోతు దుక్కులను చేసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి తెలియజేశారు. ఎంత లోతుగా దుక్కి దున్నుకోవాలనేది మనం వేయబోయే పంటనుబట్టి కూడా ఉం టుంది. లోతు వేర్లు పంటల అయిన కంది, ఆముదం, పత్తి లోతుగా దున్నుకోవాలి. మొక్కజొన్న, జొన్న, వేరుశనగ మొదల గు పంటల వేర్లు మధ్యరకంగా లోతు ఉంటే 15 నుండి 20 సెం.మీ. లోతు సరిపోతుంది. లోతుగా దున్నినప్పుడు గట్టిపొ ర విచ్ఛిన్నమై నేల గుల్లగా తయారవడమే కాకుండా నేలలో గా లి శాతం మరియు నీటిని పీల్చుకునే లక్షణాలు పెరుగుతాయి. తద్వారా సూక్ష్మజీవుల సంతతి, చర్యలు పెరుగుతాయి. దీని వ ల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు త్వరగా విచ్ఛిన్నమై పోష కాలుగా విడుదల అవుతాయి. మరియు కలుపు మొక్కల వేర్లు, పురుగు మందుల అవశేషాలు నేలలో ఉంటాయి. వీటిని లోతు దుక్కుల ద్వారా విష పదార్థాలు విచ్ఛిన్నమై పంటల దిగుబడి పెరుగుతుంది. మరియు వర్షపు నీరు లోపలి పొరలలోకి ఇంకి భూమి సారాన్ని పెంచుతుంది. వేసవి దుక్కి దున్నటం ద్వారా కలుపు మొక్కలన్నీ వేర్లతో పెకిలించి నేల లోపలి పొరల్లోకి చేర తాయి. దీని వలన సూర్యరశ్మి సోకి కలుపు మొక్కల విత్తనము లు నిర్వీర్యం అవుతాయి. నేలను తిరగవేయడం వలన నేలలో ని చీడపురుగులన్ని నేలపైకి రావడం వలన పక్షులు వాటిని తిని చంపి వేస్తాయి.

నేల భౌతిక లక్షణాలు మెరుగుపడతాయి. తద్వారా వివిధ పంటలకు కావలసిన లోతైన బీజ పీఠం ఏర్పడుతుంది. వేసవిలో దున్నే ముందు నేలలో పశువుల ఎరువుగాని, కంపోస్టుగాని మరియు చెరువులోని నల్లమట్టిని గాని వెదజల్లడం వలన నేల సారవంతమౌతుంది. వేసవిలో లోతు దుక్కులు చేయడం ద్వారా కలుపు మొక్కలు వాటి విత్తనాలు నశింపబడతాయి. మొండి జాతికి చెందిన తుంగ వంటి కలుపు మొక్కలు అన్ని రకాల నేలల్లో సమస్యాత్మకంగా మారుతున్నవి. ఇలాంటి కలుపు మొక్కల దుంపలు లోతు దుక్కులు చేయడం వలన సూర్యరశ్మికి బహిర్గతమై చనిపోతాయి. ఇవి ఏ కారణం చేతనైనా నేల లోపలి పొరలు గట్టిపడి, మురుగునీరు పోవు మార్గం లేనపుడు గాలి మరియు నీటి శాతం మొక్కకు తగు మోతాదులో తగ్గుతుంది. దీని ద్వారా పంటల మొక్కల వేర్లు పెరుగుదల, పోషకాల లభ్యత తగ్గి, శ్వాసక్రియ లాంటి చర్యలు తగ్గుతాయి. వీటి ద్వారా పంట మొక్కలు చనిపోవడం జరుగుతుంది. ఈ సమస్యను నివారించడానికి వేసవి దుక్కులు చేయడం ద్వారా భూమిలోని గట్టి పొరలు విచ్ఛిన్నమై నేల గుల్లబారుతుంది. మరియు నేలలో గాలి శాతం, నీటిని పీల్చుకొనే లక్షణాలు పెరుగుతాయి. వీటి ద్వారా సూక్ష్మజీవుల సంతతి చర్యలు పెరుగుతాయి. కావున వేసవి దుక్కులు దున్నుకొని, నేల సారవంతత కాపాడుతూ అధిక దిగుబడులు పొందవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ మరియు విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

జేపీ తండాలో దుర్గా వీరాంజనేయ స్వామి ప్రతిష్ఠ మహోత్సవం

పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి
ఆలయంలో ప్రత్యేక పూజలు

నంగునూరు, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)నంగునూరు మండలం జేపీ తండా లో దుర్గా వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయ వేడుకల్లో రంగధాంపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, దాత వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా భిక్షపతి నాయక్, రాజు, జానీ నాయక్, రెడ్డి నాయక్, కుల పెద్ద మనుషులు తనీషా లక్ష్మణ్ నాయక్, రమేశ్ నాయక్, మల్లం రమేశ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి: కొండ విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్న ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వికారాబాద్ లో పర్యటించారు.బుధవారం ఉదయమే ఆయన పట్టణంలోని అనంత పద్మనాభస్వామి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ చేశారు.నరేంద్ర మోదీ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు.మరోసారి బీజేపీని గెలిపించడం ద్వారా అభివృద్ధి కొనసాగింపునకు అవకాశం ఇవ్వాలన్నారు.మోదీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన చెప్పారు.అనంతరం అక్కడి నుంచి గిరిగేట్ పల్లికి చేరుకున్నారు.ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ప్రచారంలో వికారాబాద్ జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు,కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్పేట్‌లో నూతన గృహప్రవేశానికి హాజరైన

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి

కొత్తూరు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ బావ కొత్తపల్లి నరేష్ గౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా నిర్మించిన ఇంటిలో కొత్తపల్లి నరేష్ గౌడ్ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అందుకు భగవంతుడు అన్ని విధాలుగా దీవించి ఆశీర్వ దించాలని వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శివచారి,సాగర్, అనిల్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు

సాధించిన రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు, హైదరాబాద్, విధ్యార్థులు ఈ రోజు ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు 2024లో అద్భుతమైన ఫలితాలు సాధించి చరిత్ర సృష్టించారు. రెసొనెన్స్ అనేది ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఇఇటి, మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లను తయారు చేయడంలో రెసొనెన్స్ జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్. హైదరాబాద్‌లోని రెసొనెన్స్ జూనియర్ కళాశాలల రాష్ట్ర ర్యాంకర్లు మాదాపూర్‌లోని రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో రెసొనెన్స్ హైదరాబాద్ కేంద్రాల డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. రెసొనెన్స్ జూనియర్ కాలేజీలు, హైదరాబాద్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు:స్టేట్ టాప్ 5 మార్కుల్లో ఉన్న విద్యార్థులు - 186స్టేట్ టాప్ 10 మార్కుల్లో ఉన్న విద్యార్థులు - 443 వివిధ సబ్జెక్టులలో 100% మార్కులు సాధించిన విద్యార్థులు %-% 666 ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, తాజాగా విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలు ర్యాంకులతో రెసొనెన్స్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారన్నారు. ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో బాలికలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని, మా విద్యార్థులు కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా వరంగల్, కరీంనగర్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మా కేంద్రాల నుండి అసాధారణ ఫలితాలు సాధించారన్నారు.రెసొనెన్స్ గురించి కోట రాజస్థాన్ నుండి 2001 సంవత్సరంలో మిస్టర్ ఆర్.కె.వర్మ ఐఐటి మద్రాస్‌చే స్థాపించబడిన అఖిల భారత సంస్థ రెసొనెన్స్. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన నాటి నుండి, రెసొనెన్స్ 150%+% కేంద్రాలతో 87 నగరాల్లో దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నది. రెసొనెన్స్ 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు శిక్షణను ఇచ్చింది మరియు ఇప్పటి వరకు 3,00,000%+% ఐఐటి, ఎన్ఐటి మరియు మెడికల్ ర్యాంకర్లను తయారు చేసింది. భారతదేశవ్యాప్తంగా ఐఐటి, ఎన్ఐటి మరియు ఎన్ఇఇటి ఔత్సాహికుల్కెన లక్షలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన తర్వాత, రెసొనెన్స్ కోటా తన 20 సంవత్సరాల వారసత్వాన్ని మరియు విజయ పరంపరను 2018 సంవత్సరంలో రెసొనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారు.

కేంద్రంలోని ఇండియా కూటమికి సంపూర్ణ మద్దతు

- సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి తమ పార్టీ సభ్యులందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించామని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేయడం తగదన్నారు. భారత దేశం లౌకిక దేశమని దేశంలో అని మతాలు సమానం అన్నారు. ప్రతి పార్లమెంట్ లో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులకు మా పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా ఇంటి ఇంటికి(కాలనీలు) తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలు ప్రజలకు తెలియజేస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎం.అయిలయ్య, చిట్టిబాబు, ఆర్.సత్యనారాయణ, ఆర్.యోగేశ్వర్ రావు, అర్జున్, గోవింద్, వీరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశం, పుట్టు పంచెలు

కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక దేవేందర్ యాదవ్

కొత్తూరు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ బావ నరేష్ గౌడ్ మమత దంపతుల కుమారుడు కుమార్తె త్రిపుర,త్రినేష్ ల పుట్టు పంచెల,నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక దేవేందర్ యాదవ్,తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాదారం నరసింహ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, రాములు గౌడ్, దయానంద రెడ్డి,రాజు, సుమన్, శ్రీను, వినయ్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

యుపీఎస్‌సీ ప్రిపరేషన్‌పై

సెమినార్ నిర్వహించిన విజన్ ఐఏఎస్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): ఆల్ ఇండియా ర్యాంక్ -36 సాధించిన ఆయుషి ప్రధాన్ మరియు 50 వ ర్యాంక్ సాధించిన కె ఎన్ చంద్ర ఝాన్వి ల చే టాపర్స్ టాక్ నిర్వహించబడినది. హైదరాబాద్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్,ఇండియన్ ఫారిన్ సర్వీస్ మరియు ఇండియన్ పోలీస్ సర్వీస్ సహా భారత ప్రభుత్వ ఉన్నత సివిల్ సర్వీసెస్‌ల రిక్రూట్‌మెంట్ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భారతదేశంలో నిర్వహించబడే దేశవ్యాప్త పోటీ పరీక్ష, సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ). యుపిఎస్ సి ప్రిపరేషన్, వ్యూహంపై ఒక సెమినార్ ను ఆల్ ఇండియా ర్యాంక్ లు 36 మరియు 50 సాధించిన మా విద్యార్థుల చేత నిర్వహించాము.ఆయుషి ప్రధాన్ 2023లో తన 3వ ప్రయత్నంలో ఆల్ ఇండియా ర్యాంక్ 36ని పొందారు, ఆంత్రోపాలజీ ని ఆమె ఐచ్ఛిక సబ్జెక్టు గా ఎంచుకున్నారు.ఆమె తన మొదటి ప్రయత్నంలోనే ఇంటర్వ్యూకు చేరుకున్నారు . 2022లో 231వ ర్యాంక్ సాధించారు.ఒడిషా నుండి వచ్చిన ఆయుషి యొక్క విజయపథం ఆమె అవిశ్రాంత కృషి,అంకితభావం చేత గుర్తించబడింది.ఆమె తన ప్రతి ప్రయత్నంతో, యూపీఎస్ సి పరీక్షల యొక్క సవాలు ను ఎదుర్కోవటంతో పాటుగా,స్థిరత్వం, సాహసంతో అడ్డంకులను అధిగమించారు.తెలంగాణాలోని హైదరాబాద్‌కు చెందిన కె. చందన జాహ్నవి తన మూడవ ప్రయత్నంలో సోషియాలజీ ఐచ్ఛికంతో యుపిఎస్ సి సిఎస్ఈ 2023లో ఆల్ ఇండియా ర్యాంక్ 50 సాధించారు.

ప్రతి ఒక్కరు దైవచింతనను అలవర్చుకోవాలి

- డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి గోనె ప్రతాప్ రెడ్డి
- రామన్న గూడ మహాయాగంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల పరిధిలోని రామన్న గూడ గ్రామంలో జరిగిన పంచాహ్నిక దేవా ప్రతిష్టాపన సహితి హనుపత్ ప్రీతి సహస్రమన్యు సూక్త మహాయాగ పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి గోనె ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ నిర్వాహకులు వారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో ప్రజలు భక్తి పరవశంతో మెలగాలని, ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేయాలన్నారు. ఆ దేవుని చల్లని కృప గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దోళ్ల ప్రభాకర్, రవీందర్ రెడ్డి, అబ్దుల్ గని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఎస్టేట్స్‌లో గ్యాస్ సిలిండర్ పేలి అగ్నిప్రమాదం

- పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ ఆర్ ఎస్టేట్స్ లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం సంభవించింది అని తెలియగానే కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ పరిస్థితులను పరిశీలించి, ఫైర్,డిఆర్ఎఫ్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చి, తక్షణ సహాయక చర్యలలో పాల్గొని, బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అకస్మాత్తుగా గ్యాస్ సిలిండర్ పేలడం దురదృష్టకరం అని,బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం అని, ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగినది. దేవుడి దయ వలన ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు అని,గ్యాస్ పేలుడు కాకుండా ప్రతి ఒక్కరు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని, వంట గ్యాస్ వినియోగించే సమయంలో అన్ని రకాల చర్యలు,స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని, సూచనలు తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.గ్యాస్ సంస్థలు గ్యాస్ వినియోగదారులకు కనీస నియమాలు, జాగ్రతలు, సూచనలు వివరించాలని గ్యాస్ వినియోగం ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ,వెంకటేశ్వర్లు, బాబ్జి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హనుమత్ కృపాతో సర్వం సుభిక్షం

- మాజీ సర్పంచ్ వంగోనిబాయి శ్రీనివాస్

యాలాల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి యాలాల మండల పరిధిలోని హాజీపూర్ గ్రామ శివారులో వెలసిన బాకారం ఆంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం హాజీపూర్ మాజీ సర్పంచ్ వంగోనిబాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించి, మాట్లాడుతూ.... మహిమాన్వితమైన బాకారం ఆంజనేయస్వామి దేవాలయం అతి పురాతనమైన దేవాలయమన్నారు. కోరిన కోరికలు తీర్చి భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తూ ఎంతో ప్రాశస్త్యం పొందిందన్నారు. ప్రతి సంవత్సరం దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. స్వామివారి కృప ప్రతి ఒక్కరిపై ఉండి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతున్ని ఈ సందర్భంగా ప్రార్థించమన్నారు. భక్తులందరూ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృప పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లప్ప మాజీ సర్పంచ్ బిచ్చప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

హనుమత్ కృపాతో సర్వం సుభిక్షం

- ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాల్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి యాలాల మండల పరిధిలోని హాజీపూర్ గ్రామ శివారులో వెలసిన బాకారం ఆంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం ఎంపీపీ బాలేశ్వర్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మాట్లాడుతూ.... మహిమాన్వితమైన బాకారం ఆంజనేయస్వామి దేవాలయం అతి పురాతనమైన దేవాలయమన్నారు. కోరిన కోరికలు తీర్చి భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తూ ఎంతో ప్రాశస్త్యం పొందిందన్నారు. ప్రతి సంవత్సరం దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. స్వామివారి కృప ప్రతి ఒక్కరిపై ఉండి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతున్ని ఈ సందర్భంగా ప్రార్థించమన్నారు. భక్తులందరూ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి కృప పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, ప్రకాష్, రాజు తదితరు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్స్

(ప్రజా జ్యోతి ఏప్రిల్23/ తలకొండపల్లి) తలకొండపల్లి మండల పరిధి మాదాయ పల్లి గ్రామం నుండి జగబోనిపల్లి గ్రామం వైపు మట్టి తరలింపు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను. మాదాయ పల్లి గ్రామం నుండి,జగబోని పల్లి గ్రామం వరకు మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ అనుమతి పత్రాలు చూపాలని కోరడంతో లేవని తెలిపాడు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుండంతో మట్టిలోడు ఉన్న టిప్పర్‌ను జగబోని పల్లి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ తెలపడంతో దర్యాప్తు ఎస్ఐ శ్రీకాంత్ చేస్తామని తెలిపారు.

ఆడకూతురు వివాహానికి

ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

రాజాపూర్ ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):- రాజపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల బదిలీ తండాలో సభావాట్ శంకర్ నాయక్ గారి కూతురు సభావట్ సుమిత్ర వివాహానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని యువసేన నాయకుల ద్వారా అందించిన బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, రిపోర్టర్ చందర్, లింగ్యా నాయక్, జెమ్ల నాయక్, తేజ్యా నాయక్, రవి నాయక్,దేవుజా నాయక్, శంకర్ నాయక్, ప్రసాద్, సంతోష్, సురేష్, రెడ్యా, ఆంజనేయులు ఈశ్వర్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

హాలిడేస్ కోసం

'మేక్ మై ట్రిప్' మొదటి ఎడిషన్

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : భారత దేశపు ప్రయాణికుల ప్రవర్తనలను ఒక చోట చేర్చి ఇండియా ట్రావెల్ ట్రెండ్స్ తమ మొదటి ఎడిషన్ ను తెచ్చిందని మేక్ మై ట్రిప్ గ్రూప్ సీఈఓ, సహ-స్థాపకులు రాజేష్ మగో బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హాలిడేస్ లో ఆధ్యాత్మిక ప్రశాంతతకు, జాతీయ, ప్రాంతీయవారీ రెండిటి దృష్ట్యా లక్షలాది ప్రయాణాల నుండి ప్రముఖ ట్రెండ్స్ దీనిలో ఉన్నాయన్నారు. పర్యటక రంగంలో భారత దేశం ఒక బలీయమైన శక్తిగా అభివృద్ధి చెందుతుందన్నారు. డొమేస్టిక్, అంతర్జాతీయంగా భవిష్య పర్యటకాన్ని రూపు దిద్దడంలో సహాయ పడటానికి అభివృద్ధి చెందుతున్న భారత దేశపు ప్రయాణికుల ప్రవర్తనలను అర్థం చేసుకోవడం ప్రధానం అన్నారు. డొమేస్టిక్ విమానాల కోసం ప్రయాణికులు అత్యంత చురుకుగా ముందస్తుగా సీట్స్ ఎంపిక చేస్తున్నారని చెప్పారు. ప్రత్యామ్నాయ వసతి కోసం దక్షిణాది రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. సగం మంది డొమేస్టిక్ ప్రయాణికులు గదికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది

- ఒట్టేసి దేవుడితో రాజకీయాలు చేసే మీరా.. బీజేపిని విమర్శించేది?
- అభ్యర్థిని కూడా ప్రకటించుకోలేని అసమర్థులా.. నన్ను ఓడించేది?
- 57 ఏళ్లలో బాత్రూంలు కూడా కట్టివ్వకుండా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్ మోదీని విమర్శించడమా?
- పదేళ్లలో ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ నీతి సూత్రాలు వల్లిస్తున్నడు
- ప్రజా సమస్యలై పోరాడి ధర్నా చౌక్‌కు గుంజుకొచ్చినందుకు కేసీఆర్ నాపై కక్ష కట్టిండు
- చేసిందే చెప్పే మహానాయకుడు నరేంద్రమోదీ
- కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది
- మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్
- బండి సంజయ్ సమక్షంలో వందలాది మందితో బీజేపీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు
- కాషాయ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా చొప్పదండిలో నిర్వహించిన కార్యక్రమంలో బండి సంజయ్ బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ అభ్యర్థులపై నిప్పులు చెరిగారు. ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మాట్లాడుతున్నరు. మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం?. నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు.ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. బుధవారం చొప్పదండి విచ్చేసిన బండి సంజయ్ కు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం మంద శ్రీరాం ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కేంద్రంలోని నరేంద్రమోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని కోరుతున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయారు. నరేంద్రమోదీ హామీలివ్వకుండానే అధికారంలోకి వచ్చి ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నడు. మోదీ చేసిందే చెబుతారు. చెప్పిందే చేస్తారన్నారు.ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దేశం, ధర్మం గురించి దేవుడి గురించి మాట్లాడితే ఆయనకేమీ ఏమీ పనిలేదు. దేశం, ధర్మమంటూ మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తారు.. మరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం? ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తారట. ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా.. ఎందుకు చేయరు? పార్లమెంట్ ఎన్నికలైపోంగనే స్థానిక సంస్థలు కూడా నిర్వహించి ఓట్లు దండుకున్నా.. రుణమాఫీసహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేయాలని ప్రభుత్వం ప్లాన్ వేసింది. అందుకే ఈ కపట నాటకమాడుతూ దేవుడిమీద ఒట్టేసి రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలివ్వకపోతే... అవి నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. బోనస్ ఇచ్చేదాకా వెంటాడతాం. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయి.వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరు? వీటి కోసం కొట్లాడి కాంగ్రెస్ మెడలు వంచేదాకా పోరాడేది బీజేపీయే. కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినా అనే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నడు. అదే విధంగా 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ను నిలదీస్తుంటే... నన్ను ఓడించాలని బీఆర్ఎస్ తో కలిసి ఇక్కడున్న కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నరు. నేనడుగుతున్నా... మహిళలకు నెలనెలా రూ.2,500లు బ్యాంకులో జమ చేస్తామన్నరు. ఎందుకు ఇవ్వలేదు? వృద్ధులు, వితంతవులు, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచి నెలనెలా ఇస్తామని ఎందుకివ్వలే? ఇండ్లు లేని వాళ్లందరికీ ఇంటిజాగాతోపాటు 5 లక్షల సాయమందిస్తామని ఇంతవరకు ఒక్కరికైనా ఇచ్చారా? రైతులకు, కౌలు రైతులకు,రైతు భరోసా కింద 15 వేల ఆర్థిక సాయం, రైతు కూలీలకు 12 వేల సాయమందిస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నా ఎందకు బోనస్ ఇవ్వలేదు? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చి చదువుపై భారం పడకుండా చూస్తామన్నారు. ఒక్కరంటే ఒక్క విద్యార్థికైనా భరోసా కార్డు ఇచ్చారా?రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తాం.వడ్లు,మిర్చి, మొక్కజొన్న, మిర్చి, పసుపు సహా పంటలకు క్వింటాలుకు 500 చొప్పన బోనస్ ఇస్తామన్నరు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామన్నరు. వడ్ల కల్లాల వద్ద రైతులు అల్లాడుతున్నరు. ఎంతమందికి బోనస్ ఇచ్చారు? ఎంత మంది వద్ద తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొన్నారు? బీఆర్ఎస్ హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని స్కూళ్లు తెరిపించారు?స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులు అప్పగిస్తామన్నారు. ఎన్ని నిధులిచ్చారు? మోదీ బాత్రూంలే కాదు.. అన్ని కట్టించిండు. మోదీ ఇండ్ల కోసం నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. పంచాయతీలకు వేల కోట్ల నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం ఇస్తుంటే కేసీఆర్ బొమ్మలు పెట్టుకున్నరు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ రాచిరంపాన పెట్టిండు. మోదీని విమర్శిస్తున్న ఇక్కడున్న కాంగ్రెస్ నేత(పొన్నంను ఉద్దేశించి) ఆనాడు ఎందుకు కేసీఆర్ పై కొట్లాడలేదు? ప్రజలు ఆనాడు అల్లాడుతుంటే ఈ నేత యాడ పడుకున్నడు? మోదీ చేసిన అభివృద్ధి పనులన్నీ ఆ నాయకుడికి కన్పించడం లేదు. మోదీ బాత్రూంలు కడితే ఓట్లేస్తరా? అని చులకన ఆ నేతను అడుగుతున్నా... 57 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ బాత్రూంలు కూడా కట్టియ్యకుండా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే... మోదీగారు అందరికీ బాత్రూంలు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహా నాయకుడు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియదు. ఒకాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడట. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయ్యిందట. ఇయాళ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు బీజేపీని ఓడిస్తామని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుంది.

దేశంలోనే కూలీలకు ఉపాధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీ

– నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి

బీరుపూర్ (సారంగాపూర్), ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి తదితర గ్రామాల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి పేద వాడికి ఉపాధి కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కూలీలకు రోజు వారి వేతనం పెంచుతాం అని అన్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజులకు మించి పని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వారి వేతనం 400 పెంచుతామని హామీ ఇచ్చారు. వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీల బోనస్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షపాతి అని ప్రజల సంక్షేమం కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలువాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికలు తనకు అండగ నిలువాలని తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను జీవన్ రెడ్డి అభ్యర్థించారు. అనంతరం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన సుధా నారాయణ కొడుకు గల్ఫ్ లో మరణించడంతో ఆయనను ఎమ్మెల్సీ పరామర్శించారు. ఆయన వెంట సారంగాపూర్ ఎంపీపీ కోల జమున, బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్, ఏలేటి నర్సింహారెడ్డి, పాంపర్తి లక్ష్మీ, మాజీ జడ్పీటిసి భూక్య సరళ, కొండ్ర రాంచందర్ రెడ్డి, చేరుపూరి శుభాష్, గుడిసె జితేందర్ యాదవ్, ఆడెపు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం వారి ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులు పంపిణీ

బీరుపూర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): బీరుపూర్ గ్రామానికి చెందిన గత రెండు రోజుల క్రితం ఎస్టీ కాలనీలో బద్ది లింగయ్య గుడిసె అగ్నికి ఆహుతి కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. లింగయ్య నిరుపేద కుటుంబం కావడంతో భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం సంస్థ వారికి సమాచారం అందడంతో బుధవారం రోజున వంట సామగ్రి బోళ్ళ బియ్యం పప్పులు బట్టలు నిత్యావసర సరుకులు తదితర వస్తువులతో పాటు 5500 రూపాయలు ఆర్థిక సహాయం కూడ చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం సంస్థ ప్రతినిధులు బీరుపూర్ మండల్ ఎంపీపీ మసర్తి రమేష్, గర్షకుర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన పేదింటి విద్యా కుసుమం

● రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన సిద్ధార్థ్

జమ్మికుంట, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ఇంటర్ బోర్డ్ బుధవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో జమ్మికుంట పట్టణానికి చెందిన అనుముల సిద్ధార్థ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అనుముల సిద్ధార్థ్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తన సత్తాను చాటారు. సిద్ధార్థ చిన్నప్పటినుండి కష్టపడి చదువుతూ ప్రతి తరగతిలోనూ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చాడు. సిద్ధార్థ పదవ తరగతి జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో చదివి 10 జీపీఏ సాధించారు. సిద్ధార్థ తండ్రి ప్రసాద్ కార్పెంటర్ గా పనిచేస్తూ ఉండగా తల్లి ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ సిద్ధార్థ ను చదివిస్తున్నారు. గత సంవత్సరం 10 వ తరగతి పరీక్షలో కూడా పది జీ పీ ఏ సాధించి మంచి పేరు తీసుకొచ్చిన సిద్ధార్థ ను పాఠశాల యజమాన్యం అభినందించడమే కాకుండా ఇంటర్మీడియట్ చదువు కొరకు వరంగల్ లోని ఎస్సార్ కళాశాలకు పంపించి ఉచితంగా ఇంటర్మీడియట్ చదువుకోవడానికి అవకాశం కల్పించారు. చిన్నప్పటినుండి కష్టపడి చదువుపై మక్కువ ఉన్న సిద్ధార్థ ఇంటర్ పరీక్షలోనూ తన సత్తా చాటి ఇటు కుటుంబ సభ్యుల కలను నిజం చేశాడు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ మొదటి నుంచి నన్ను వెన్నంటి ఉండి ప్రోత్సహించిన నా తల్లిదండ్రులు న్యూ మిలీనియం స్కూల్ అధ్యాపక బృందానికి జీవితాంతం రుణపడి ఉంటానని వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భవిష్యత్తులో కష్టపడి చదివి మరింత ఉన్నత స్థితికి చేరుకుంటానని సిద్ధార్థ తెలిపారు.

రంపపు కోతలు పడ్డాయి

– ఏళ్ల నాటి చెట్లు కూలాయి

మంథని, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం ఆదివారం పేట నుంచి కాటారం మండలం వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న 70 ఏళ్ల నాటి చెట్లు రంపపు కోతలకు గురై నేల వాలిపోతున్నాయి. నాడు ముందుచూపుతో రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల దూరంలో నాటి పెంచిన చెట్లు ఆరు తరాలకు నీడనిచ్చాయి. అలాంటి తరువులు కళ్ళముందే నేల కూలుతుండడంతో ఆ తరం వృద్ధులు చేసేదేమీ లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్ల అభివృద్ధి ముందు వృద్ధుల ఆవేదన అరణ్య రోదన అవుతున్నది.వాల్టా చట్టాలు రోడ్ల విస్తరణకు ఆటంకం కలిగించలేని పరిస్థితి.తిరిగి మళ్లీ మొక్కలు నాటితే తప్ప మరో 60 ఏళ్లకు ఈ తరహా చెట్లను ముందు తరాల వారు చూసే అవకాశం లేదు.ఆ దిశగా కూడా ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉన్నది. ప్రకృతి సంపదను పచ్చదనాన్ని పెంచి పోషిస్తేనే స్వచ్ఛమైన ప్రాణవాయువు భవిష్యత్ తరాలకు అంది ఆరోగ్యంగా జీవిస్తారు. లేనిపక్షంలో రోడ్ల పక్కన నిలువ నీడలేని పరిస్థితి ఎదురవుతుంది. ఆనాటి సామ్రాట్ అశోక చక్రవర్తి ఆదర్శాలను అందిపుచ్చుకుంటే పచ్చదనం పరిఢవిల్లుతుంది.

ఓడేడు బ్రిడ్జి కుప్పకూలడంపై ప్రభుత్వపరమైన చర్యలు ఉంటాయి

– ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) చట్టాన్ని చుట్టంగా నడిపించి నడిరోడ్డు పైన మర్దర్లు చేసి తిరుగుతున్నారంటూ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుతో పాటు భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మహిళలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కమాన్ పూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖాళీ అయింది.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతిమయమైందని ఆరోపించారు. ఆ డబ్బులతో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ లు ఇలా అనేక సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు. ఓడేడ్ బ్రిడ్జి గాలికి కూలిపోయిందని ఓడేడు బ్రిడ్జి నిర్మాణం పైన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ కమిషన్ లకు కక్కుర్తి పడుతున్న వైనాన్ని వెలికితీస్తామని, ఎవరిని వదలమని హెచ్చరించారు.చట్టం ఎవరికి చుట్టం కాదని వ్యవస్థలు,వ్యవస్థలుగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అనంతరం ఛత్రపతి శివాజీ శివసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.

దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

– వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనర్ కలెక్టర్ పీ రాంబాబు

మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోధూర్, అమ్మక పేట్,ఇబ్రహీంపట్నం గ్రామలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం జగిత్యాల జిల్లా అడిషనర్ కలెక్టర్ పి. రాంబాబుపరిశీలించారు.ఈసందర్భంగా కోనుగోలు కేంద్ర నిర్వాకులకు తగు సూచనలు అందించారు. కేంద్రాలలో నీడ కోసం షెడ్ ఏర్పాటు చేయాలని,అలాగే తాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, తగినన్ని తాలుపెను పత్రలు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే తూర్పారబట్టిన ధాన్యాన్ని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్నిమాత్రమే మిల్లులకు పంపించాలన్నారు, అలాగే వర్షం నుండి ధాన్యం కుప్పలు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, మండల వ్యవసాయఅధికారి దిఫిక, ఉమపతి, నిజామెదిన్, ఎఇఓ నరేష్, సిఇఓ సతిష్ తదితరులు పాల్గొన్నారు.

ఆది పెద్దమ్మ తల్లిని దర్శనం చేసుకున్న జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండల్ హన్మాజీపేట్ గ్రామంలో ఆది పెద్దమ్మ తల్లి జాతరలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి దీవెనలతో జిల్లా ప్రజలందరికీ మంచి జరగాలని ప్రజలందరు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామోదర్, మాజి ఉప సర్పంచ్ రాజనర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం కుటుంబ సభ్యుల వివాహానికి హాజరైన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట,ఏప్రిల్24 (ప్రజా జ్యోతి): హైదరాబాద్ పట్టణంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సోదరుడు పొన్నం రవి చంద్ర తనయుడు పొన్నం రాజీవ్ చంద్ర – అమ్రిత వివాహ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లూరు సదానందం, పూదరి రేణుక-శివకుమార్ గౌడ్ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.

వైభవంగా సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవ వేడుకలు

జమ్మికుంట, ఏప్రిల్24(ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 13వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో సత్య సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ సమస్త మానవ జాతికి దైవం యొక్క ఏకత్వమును, మానవత్వము యొక్క సమత్వమును చాటిచెప్పి, సర్వుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించిన మహిమాన్విత ప్రేమ మూర్తి మన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని వారు కొనియాడారు..ఆరాధన మహోత్సవం సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జమ్మికుంట ఆధ్వర్యంలో ఉదయం ఓంకారం, సుప్రభాతం,నగర సంకీర్తన, రైల్వే స్టేషన్ వద్ద అల్పాహారం, బస్టాండ్ లో రాగి జావా వితరణ ఏర్పాటు చేశారు..అనంతరం రుద్ర పారాయణం,రుద్రాభిషేకం నిర్వహించారు..మధ్యాహ్నం ఎంపిక చేసిన నారాయణులకు అమృత కలశాలు, దుస్తుల పంపిణీ చేశారు..అన్నదాన కార్యక్రమము చేసి, కొత్తపల్లి లోని స్పందన అనాథ శరణాలయంలో వారి యొక్క నిర్వహణ ఖర్చుల నిమిత్తం సుమారు 13వేల రూపాయల నగదు అందజేశారు..సాయంత్రం భజన, సాంస్కృతిక కార్యక్రమాలు సంగీత విభావరి నిర్వహించారు.. అనంతరం భజన లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో స్వామి వారికి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం భక్తులకు అందించారు..ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

ఉరి పెట్టుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య.

ముదిగొండ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలో ఫెయిల్ అయినని ముదిగొండ గ్రామానికి చెందిన వాకదాని వైశాలి(17) అనే విద్యార్థిని బుధవారం మనస్థాపానికి గురై ఇంట్లోను ఎవరులేని సమయంలో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ గజ్జెల నరేష్ తెలిపారు. మృతురాలు వైశాలి ఖమ్మం న్యూవిజన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నది. వైశాలి తండ్రి యుగంధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు!

ముదిగొండ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)

ముదిగొండ మండల పరిధిలో మిట్ట మధ్యాహ్నం అయినా వీధిలైట్లు వెలుగుతూ

ఉండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా వెలగడం వల్ల కరెంటు వృధాతో పాటు ఎస్ఈడి బల్బుల సామర్థ్యం తగ్గుతుందని. మండల ప్రజలు అంటున్నారు. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను సంబంధింత సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది.వీధి లైట్లు నిరంతరం వెలుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి వీధిలైట్లు పగలు వెలగకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు కాపా సుధాకర్..

తల్లాడ, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన మేడి శ్రీనివాసరావు, లక్ష్మి

దంపతుల కుమార్తె దుర్గతో ప్రశాంత్ వివాహం జి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తల్లాడ మండలం కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, ఎర్రి కృష్ణారావు, కాపా మహేష్, కటికి కాంతారావు, కంచ పోగు వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన సిద్ధార్థ ఒకేషనల్ కళాశాల

మణుగూరు, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విడుదల చేసిన ఫలితాలలో స్థానిక సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల మార్కుల ప్రపంచం సృష్టించింది. మొదటి సంవత్సరంలో ఎంపీహెచ్డబ్ల్యూ (ఎఫ్) విభాగంలో కొలువుల రచన 474/500, ఎలక స్వీటీ 483/500, కుర్పం గౌరీ, 476/500, ఎంఎల్టి విభాగంలో గడదాసు సాయిశ్రీ 474/500, మహంకాళీ

మానస 468/500, సింగి రెడ్డి వసుధ, 438/500 గాను ద్వితీయ సంవత్సరంలో ఎం పి హెచ్ డబ్ల్యు యు (ఎఫ్) విభాగంలో వంక నవ్యశ్రీ 929/1000, జనగం దివ్యశ్రీ 920/1000, షేక్ రుక్సానా 904/1000 గాను, ఎం ఎల్ టి విభాగంలో జి కార్తీక్ కుమార్ 959/1000, ఎండి ఇస్రాత్ 917/1000, భాగి వసుధ 906/1000 గాను మార్కులతో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయిలో అత్యున్నత మార్కుల మ్రోత మ్రోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి అధ్యాపక బృందం యొక్క అంకితభావం గొప్పదని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మమత, కల్పన, స్వాతి, ఉషశ్రీ, వెంకటేశ్వర రావు, సతీష్ పాల్గొన్నారు.

చింతకాని ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు

హౌంతకానిఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:

హౌహౌహౌంతకాని మండలం వందనం గ్రామంలో మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు ఇటీవలే అకాల మరణం పొందారు బుధవారం ఆయన దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి దయాకర్ రెడ్డి అక్కిరెడ్డి రాఘవరెడ్డి జిల్లా నాయకులు కోట రాంబాబు మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు ఆలస్యం బసవయ్య కిలారి మనోహర్ కన్నెబోయిన సీతారామయ్య మందనపు శ్రీను మాధవరావు టిఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మంకెన రమేష్ నెల్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం.. ధరిత్రిని కాపాడుకుందాం

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తేనే మానవులకు మునుగడ:డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్

ముదిగొండ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తేనే మానవులకు మనగడని,ప్లాస్టిక్ భూతాన్ని తరిమి దరిత్రిని కాపాడుకోవాలని అటవీ శాఖ జిల్లా అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ న్యూఢిల్లీ వారి సహకారంతో ఈనెల 22న ఎర్త్ డేని పురస్కరించుకొని,యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) ఆధ్వర్యంలో ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్ అని అంశంపై మండలపరిధిలో బాణాపురం హైస్కూల్లో బుధవారం అవగాహన సదస్సు జరిగింది.ఈసదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలంటే,ఇప్పటినుంచే మనం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని,వీలైతే పూర్తిగా నిర్మూలించాలన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండే,మనం ప్రకృతి,పర్యావరణం పట్ల మంచి అవగాహన పెంపొందించుకోవాలన్నారు.గ్రహాలన్నింటిలో ఉన్న ఒక్క భూగ్రహం మాత్రమే మానవ మనుగడకు అనుకూలంగా ఉన్నాయన్నారు.మానవుల అవసరాలకు భూమిని,దాని యొక్క నిజస్వరూపాన్ని నాశనం చేస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.భూమి పుట్టుక నాలుగున్నర కోట్ల సంవత్సరాల క్రితం జరిగిందని,అదొక అద్భుత గ్రహమని,దానిని అర్థం చేసుకొని జీవనం సాగిస్తే ప్రకృతి మనకు వరప్రసాదంగా ఉంటుందని ఆయన అభిలాషించారు.ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని హితవు పలికారు. తాను చదువుకునే రోజుల్లో మొక్కలు నాటే విధానంపై అవగాహన కార్యక్రమాలను గుర్తు

చేసుకున్నారు.ప్రస్తుతం అటవీశాఖ అధికారిగా తన వంతు బాధ్యతగా అడవులను భూమిని దాని యొక్క సారాన్ని రక్షించడానికి నిరంతరం కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు విద్యార్థులంతా ఇప్పటినుంచే మొక్కలు నాటడం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అవసరమైతే నిర్మూలించడం,ఇతరులకు అవగాహన కల్పిస్తూ సమ్మిళిత అభివృద్ధికి పాటుబడాలన్నారు. రాబోయే తరాలకు మంచి వాతావరణం, పర్యావరణాన్ని అందించిన వారంవుతామని తెలిపారు.ప్లాస్టిక్ భూతంపై పిల్లల ద్వారా మంచి అవగాహన పెంపొందించడం మంచి విషయమని ఈసందర్భంగా డీఎఫ్ఓ సిద్ధార్థవిక్రమ్ సింగ్ ఎయిడ్ సంస్థ బాధ్యులను ప్రశంసించారు.ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ హరిప్రసాద్ మాట్లాడుతూ 1970లో అమెరికా సెనిటర్ గేరాల్డ్ నెల్సన్ యొక్క వినూత్న ఆలోచనకు రూపమే ఈఎర్త్ డేని ఆదశకంలో ఉన్న మంచి వాతావరణ పరిస్థితులు, ఇప్పుడు లేవని దానికి కారణం ప్లాస్టిక్ను విరివిగా వాడటమేనన్నారు. గాలి,భూమి కాలుష్యం వలన భవిష్యత్తు తరాలకు త్రాగునీరు కూడా దొరకవు న్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ను నివారించడానికి కృషి చేయాలన్నారు.సంస్థ తరఫున నిరంతరము అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తొలిత విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలిచిన విజేతలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా మెమెంటో,ప్రశంసపత్రం,శాలువాలను అందించారు.అనంతరం బాల,బాలికలు ప్లాస్టిక్ భూతంపై,నాటికలను,ప్రదర్శించి జనలోకాన్ని ఆలోచింపజేశారు.ఈసందర్భంగా బాణాపురం పాఠశాల అభివృద్ధి కొరకు ఎయిడ్ సంస్థ బాధ్యులు వాణి రూ 5 వేలు వితరణగా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.విద్యార్థిని, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్లేకార్డులు చేత పట్టుకొని,ప్లాస్టిక్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,వీధివీధి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామంలో సేకరించినటువంటి క్వింటానాన్నర ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీ సెక్రెటరీకు అందించారు.ఆప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయవద్దని కోరారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వినియోగించోద్దన్నారు.బాణాపురం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఎర్రపాటి రామారావు, ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు,ఎంఈఓ బివి రామాచారి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వేమూరి నాగమణి,సంస్థ కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్,రాజేష్,పాపయ్య,రామదాసు రవిచంద్ర,మాధవి,సత్తుపల్లి,ఖమ్మం,ప్రొద్దుటూరు ప్రవేట్,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి త్రవ్వకాలు..?

-నిబంధనలకు తూట్లు..! -అనుమతులు లేకుండానే త్రవ్వకాలు

-బడా బాబుల అండతోనే సాగుతున్న వైనం

-రాత్రి, పగలు తేడా లేకుండా మట్టి తరలింపు..?

టేకులపల్లి, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:

మండలంలోని పలు గ్రామాలలో యథేచ్ఛగా మట్టి దందాకు తెరలేపి రూ. లక్షలు వెనుకేసుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. మట్టి దళారులు, రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అనుమతి లేనిది మట్టితో త్రవ్వకాలు చెప్పట్టవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని భేఖాతర్ చేస్తూ మట్టి దందాకు తెరలేపారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములలో అక్రమంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యథేచ్ఛేగా దందా సాగిస్తున్నారనే సమాచారం. రైతులు సాగు చేసుకునే భూములలో సైతం ఇస్తానుసారంగా త్రవ్వకాలు జరిపి జేబులను నింపుకుంటున్నారని తెలుస్తుంది. దళారులు, రైతులకు ఉపయోగపడే వాగులను క్వారీలుగా మల్చుకొని, రైతులు వద్దంటున్న మాటలను పెడచెవిన పెడుతూ మట్టి త్రవ్వకాలు కొనసాగిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు తెలిసి జరుగుతుందా, తెలియకుండా జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ మట్టి మాఫియా రెచ్చిపోయి తమ అక్రమ మట్టి దందాను మూడు పువ్వులు ఆరుకాయలుగా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారనేది వాస్తవం. రూ. కోట్లు విలువ చేసే విలువైన మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఖాజానకు భారీగానే గండి కొడుతున్నారనే అపవాదు లేకపోలేదు. అంతేకాకుండా ఏదైనా రాజకీయ పార్టీ నేతల అండదండలతో మట్టి దందా కొనసాగుతుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది. అక్రమంగా తరలిస్తున్న మట్టి దందా దారులతో మట్టి మాఫియాతో ఏమైనా లోపాయికారి ఒప్పందం చేసుకున్నారా అనే విమర్శలు ఉన్నాయి. మండలంలోని టేకులపల్లి, బోడు, బద్ధతండ, మదిరాళ్ల తండా, కోయగూడెం, బొమ్మనపల్లి, తొమ్మిదో మైల్ తండా, బేతంపూడి, హనుమతండ, సులానగర్, కొత్త తండా గ్రామాలలో అక్రమ మట్టిని తరలించి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారని సమాచారం. మట్టిని తరలిస్తున్నప్పటికీ అధికారులు కనీసం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి మాఫియా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టడంతో

ఆ ప్రాంతాలలో భారీ గుంతలు ఏర్పడి వర్షాకాలంలో వర్షపు నీరు గుంతలలో చేరడం వల్ల ఎంతో మంది ఆ గుంతలలో పడి ప్రమాదానికి గురైన ఘటనలు ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం 20 ఏళ్ల యువకుడు మట్టితో ఒక క్వారీలో కాలు జారీ పడి మృతి చెందినట్లు ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి చట్టానికి విరుద్ధంగా కొనసాగుతున్న మట్టి మాఫియా త్రవ్వకాలకు చెక్ పెట్టాలని, అదేవిదంగా ప్రభుత్వ అదయానికి గండి కొడుతున్న మట్టి మాఫియాపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ ఫలితాలలో జిల్లాకు తొమ్మిదవ స్థానం

హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో భద్రాద్రి జిల్లా రాష్ట్ర స్థాయిలో 9వ స్థానం సాధించుట పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఫలితాలు ప్రకటించిన సందర్భంగా ఇంటర్మీడియట్ అధికారి సులోచనా రాణిని ఫలితాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4015 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా 2491 మంది, 5276 మంది బాలికలు హాజరు కాగా 4065 మంది మొత్తం 9291 మంది పరీక్షలకు హాజరు కాగా 6556 మంది ఉత్తీర్ణతతో 70.56 శాతంతో రాష్ట్ర స్థాయిలో 9వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మొదటి సంవత్సరంలో 4563 మంది బాలురు హాజరు కాగా 2016 మంది, 5643 మంది బాలికలకు 3580 మంది మొత్తం 10206 హాజరుకాగా 5596 ఉత్తీర్ణత తో 54.84 శాతం సాధించినట్లు చెప్పారు. మొదటి సంవత్సరం వృత్తి విద్యా కోర్సులో 1163 మంది బాలురు హాజరు కాగా 434 మంది, 1272 మంది హాజరు కాగా 780 మంది మొత్తం 2435 మంది విద్యార్థులు హాజరు కాగా 1214 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సు 2వ సంవత్సరంలో 846 మంది బాలురకు 542 మంది, 1095 మంది బాలికలకు 889 మంది మొత్తం 1941 మంది విద్యార్థులు హాజరు కాగా 1431 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను, అధ్యాపకులను, సిబ్బందిని ఆమె అభినందించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ కలగాలని ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న సంవత్సరంలో మన జిల్లా ప్రథమ స్థానం సాధించే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిజన విద్యార్థులు: ఐటిడిఏ పీఓ ప్రతిక్

భద్రాచలం , ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:

గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో 2023- 24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థుల యొక్క పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బాలికలు 923 మంది పరీక్షలు రాయగా 689 బాలికలు పాసయ్యారని, 234 మంది ఫెయిలయ్యారని, 74.65 పర్సంటేజ్ రావడం జరిగిందని, గత సంవత్సరం బాలికలు 76.40% పాస్ అయ్యారని, ఈ సంవత్సరం బాలురు 520 మంది పరీక్ష రాయగా 327 మంది పాసయ్యారని, 193 మంది ఫెయిలయ్యారని 62. 88 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 75.22 శాతం ఉందని, ఓవరాల్ గా 1443 పరీక్షలు రాయగా 10 16 మంది బాల బాలికలు పాసయ్యారని 427 మంది ఫెయిలయ్యారని, 80. 54% వచ్చిందని అన్నారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖమ్మం రీజియన్ లో టాపర్స్ సి ఓ ఈ బాలికలు భద్రాచలం పూజిత ఎంపీసీ 467 మార్కులు, ఎస్ ఓ ఈ ఖమ్మం భాను కుమార్ ఎంపీసీ 465 మార్కులు, యు ఆర్ జె సి బాలికలు వైరా లేఖన బైపిసి 428 మార్కులు, సి ఓ ఈ బాలికలు భద్రాచలం అనిత 427 మార్కులు, యు ఆర్ జె సి బాలికలు అన్నపురెడ్డిపల్లి శ్రీనిధి సిఇసి 490 మార్కులు వచ్చాయని అన్నారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరములో బాలికలు 868 మంది పరీక్షలు రాయగా 733 మంది పాసయ్యారని, 135 మంది పేలయ్యారని 84. 45 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 88.09 పర్సంటేజ్ ఉందని, బాలురు 507 మంది పరీక్షలు రాయగా 412 మంది పాస్ అయ్యారని 95 మంది ఫెయిలయ్యారని 81. 26 పర్సంటేజ్ వచ్చిందని, గత సంవత్సరం 87. 32 శాతంగా ఉందని , ఓరాలుగా 1375 మంది బాలబాలికలు పరీక్షలు రాయగా 1145 మంది పాసయ్యారని 230 మంది ఫెయిలయ్యారని 87.75 రిజల్ట్ వచ్చిందని అన్నారు. ఖమ్మం రీజియన్ టాపర్స్ గా సి ఓ ఈ బాలికలు చందన ఎంపీసీ 982 మార్కులు, ఎస్ ఓ ఈ బాలురు ఖమ్మం యుగంధర్ ఎంపీసీ 975 మార్కులు, జే ఆకాష్ బైపిసి 980 మార్కులు, సి ఓ ఈ బాలికలు భద్రాచలం శ్రావణి బైపీసీ 978 మార్కులు అనుశ్రీ బైపిసి 978 మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని గురుకులం సమన్వయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి

సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ తీసుకోవాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల

వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ కాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్.ఓ. కార్యాలయం బయట, లోపల గడియారం ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా నిర్వహించాలని అన్నారు. ఖచ్చితమైన కారణాలు ఉంటే మాత్రమే నామినేషన్ తిరస్కరణ చేయాలని అన్నారు. నామినేషన్ స్క్రుటిని ప్రక్రియ ముగిసిన తర్వాత ఆమోదించిన నామినేషన్ వివరాలు హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. ఏప్రిల్ 29 నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన చర్యలు ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రుపొందించి ఆ సమాచారం దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం అందేలా చూడాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అధికారులతో మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితా రూపొందించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అందించాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణి పకడ్బందిగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమేషన్ ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్టీఓ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ వినోద్, సిపిఓ శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఆశావహులు రాయల నాగేశ్వరరావు, పొట్ల నాగేశ్వరరావు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ఇది అలా ఉండగా ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్టానం చిక్కుముడిలా మారిన ఖమ్మం ఎంపీ సీటు కు రామ సహాయం రఘురాంరెడ్డిని ఖరారు చేసింది. కాగా రామ సహాయం రఘురాం రెడ్డి నిన్ననే ఖమ్మం రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతం కు నామినేషన్ పత్రాలు అందజేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ౨-ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన రామసహాయం రఘురాం రెడ్డి గురించి పూర్తి వివరాలు..

జననం, విద్యాభ్యాసం : రామసహాయం రఘురాం రెడ్డి 1961, డిసెంబర్ 19న రామసహాయం సురేందర్ రెడ్డి, జయమాల దంపతులకు హైదరాబాద్ లో జన్మించారు. కాగా వీరి స్వగ్రామం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగొమ్మ. ఆయన హైదరాబాద్ లోని నిజాం కళాశాలలో బీకామ్ విద్యను, అనంతరం పీజీ డిప్లొమా విద్యను అభ్యసించారు. ప్రస్తుతం వ్యాపార రీత్యా హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఈయన తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి ఖమ్మంలోనే పుట్టి పెరిగారు.

వ్యక్తిగత జీవితం : రఘురాం రెడ్డికి ఇద్దరు కుమారులు. కాగా వారిలో పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పెద్ద కుమార్తె ఆశ్రితను, చిన్న కుమారుడు అర్జున్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తె సప్ని రెడ్డిని వివాహం చేసుకున్నారు. రాజకీయ ప్రస్థానం : రామసహాయం రఘురాం రెడ్డి తండ్రి రామసహాయం సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, వరంగల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎంపీగా పనిచేసిన అనుభవం ఉంది. తండ్రి సురేందర్ రెడ్డి స్ఫూర్తితో ఒక వైపు వ్యాపారాలు చేస్తూనే.. 1985 నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. దివంగత ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావులతో వీరి కుటుంబానికి సాన్నిహిత్యం ఉండేది. సురేందర్ రెడ్డి కూసుమంచి మండలంలోని జీళ్ళచెర్వు, చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామాలకు, ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి పోలీస్ పటేల్ గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో నిర్వర్తించిన బాధ్యతలు: 1985లో జరిగిన ఎన్నికల్లో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జ్ గా, 1989, 1991లో అప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలకు, వరంగల్ లోక్ సభకు ఇన్ చార్జ్ గా పనిచేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 2012లో రాజ్యసభకు, 2014లో ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేయగా చివరి నిమిషంలో అవి వేరే వారిని వరించాయి. 2014లో పాలకుర్తి, 2018లో పాలేరు నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించినప్పటికీ దక్కలేదు.

ఇతర పదవులు : రఘురాం రెడ్డి 2011-2013లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ) ప్యాటరన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ వైస్ చైర్మన్ గా , హైదరాబాద్ రేస్ క్లబ్ లో బోర్డు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. సేవా కార్యక్రమాలు : రఘురాం రెడ్డితో పాటు వారి తాతముత్తాతలు సేవాదృక్పథ కుటుంబానికి చెందిన వారు. మరిపెడ- బంగ్లా లో ప్రస్తుత ప్రభుత్వ కార్యాలయాలుగా కొనసాగుతున్న మార్కెట్ యార్డు, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీసీ బస్టాండ్, పీహెచ్ సీ లు , ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలు, టిటిడి కల్యాణ మండపాలకు దశాబ్దాల కాలం కిందటే ఉచితంగా స్థలాలను కేటాయించారు. వరంగల్ లో రెడ్డి ఉమెన్స్ హాస్టల్ ను నిర్మించారు. అనేక ప్రాంతాల్లో రామాలయాలను, శివాలయాలను, వేంకటేశ్వరస్వామి ఆలయాలను నిర్మించారు. వారి స్వగ్రామమైన కూసుమంచి మండలం చేగొమ్మలో వారి ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం ఉచితంగా ఇచ్చారు. పీహెచ్ సీ , చేగొమ్మ హరిజన కాలనీకి కూడా స్థలాలను ఉచితంగా అందజేసింది రఘురాం రెడ్డి కుటుంబీకులే కావడం విశేషం.

నేడు తెలంగాణకు అమిత్ షా రాక

మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రచారం చేయనున్నారు. కాగా తెలంగాణలో ఐదు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నారు. గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురు, శుక్రవారాలు బస్సుల్ తెలంగాణలో పర్యటిస్తారని పెద్ద సభలు, సమావేశాల కంటే డోర్ టు డోర్ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మే నెల 13వ తేదీ వరకు నిర్మాణాత్మకంగా ప్రచారం సాగుతుందని చెప్పారు.ఎన్నికలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారయ్యింది. ఈనెల 30, మే 3, 4 తేదీలలో మోదీ పర్యటించనున్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కానున్నారు. మే 4వ తేదీన నారాయణ పేట్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

ఇంటర్‌లో ఫెయిల్

మొదటిపేజీ తరువాయి..

పంబాల రమ్య ఉత్తీర్ణత సాధించలేదు. మనస్తాపానికి గురైన ఆమె.. గ్రామ శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఖమ్మం జిల్లా ముదిగొండలో వాకదాని వైశాలి (17) ఇంటర్ ఫస్ట్ ఈయర్ చదువుతుంది. ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఫెయిలైతే సప్లిమెంటరీలో పాస్ కావొచ్చు కానీ జీవితం తిరిగి రాదంటూ లెక్చరర్లు చెబుతున్నారు.

ఎపిలో వలంటీర్ల

రాజీనామాలు ఆపాలి

హైకోర్టులో పిటిషన్‌పై విచారణ

అమరావతి,ఏప్రిల్24 : ఏపీలో వాలంటీర్ల రాజీనామాల పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికలు ముగిసే వరకు రాజీనామాలను ఆమోదించవద్దని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పిటిషన్‌లో కోరారు. ఇప్పటి వరకు 62వేల మంది రాజీనామా చేశారని, 900 మందిపై చర్యలు తీసుకున్నామని ఎన్నికల కమిషన్ తరఫు సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ కోర్టుకు తెలిపారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచామని చెప్పారు. రాజీనామాలు ఆమోదిస్తే వారంతా వైకాపాకు అనుకూలంగా ఉంటారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేశ్‌చంద్ర వాదించారు. ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి విస్తృత అధికారాలు ఉన్నాయని, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు ఆ అధికారాలు వినియోగించవచ్చని తెలిపారు. పిటిషనర్ వాదనలపై కౌంటరు దాఖలు చేయాలని ఈసీని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. రాజీనామాలు ఆమోదిస్తే వైసీపీకి అనుకూలంగా ఉంటారని పిటిషనర్ న్యాయవాది వాదించారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు ఆధికారాలను వినియోగించవచ్చన్న న్యాయవాది తెలిపారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఈసీకి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

కేసీఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

వేములపల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. కాన్వాయ్ లో ఉన్న వారికి ముప్పు తప్పినట్లుగా తెలిసింది. ఈ 8 వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నట్లుగా తెలుస్తోంది. ముందు వెళ్తున్న కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడమే ప్రమాదానికి కారణమని అంటున్నారు. బస్సు యాత్ర, రోడ్ షోల ద్వారా లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మాజీ సీఎం కేసీఆర్ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. తొలిరోజైన నేడు మిర్యాలగూడ నుంచి ప్రారంభమైన కేసీఆర్ బస్సు యాత్ర వచ్చే నెల పదో తేదీన సిద్దిపేట బహిరంగ సభతో ముగుస్తుంది.

కులగణన హామీపై బిజెపిలో భయం

మొదటిపేజీ తరువాయి..

'సంపద సర్వే' హామీ రాజకీయంగా దుమారం రేపుతోంది. ప్రజల సంపద, నగల్ని దోచుకుని అందరికీ పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో చెబుతోందంటూ ప్రధానమంత్రి మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు కూడా మోదీ విమర్శలకు దగ్గరగా ఉన్నాయనే అభిప్రాయానికి తావిచ్చింది. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఆ ప్రకారం ఒక వ్యక్తి మరణం తర్వాత ఆయన సంపదనలో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు వెళ్తుందని, తక్కిన 55 శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ఇది తనకు న్యాయంగానే అనిపిస్తోందని పిట్రోడా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 'సంపద సర్వే' హామీపై కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. ఢిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు ఎందుకు బీజేపీ వారు భయపడుతున్నారని ప్రశ్నించారు. సర్వేతో అసలు సమస్య ఎంటో, ఎక్కడుందో తెలుస్తుందని అన్నారు. తాము అధికారంలోకి రాగానే తొలి నిర్ణయం దీనిపైనే ఉంటుందన్నారు. సమాజంలో అన్యాయానికి గురవుతున్న 90 శాతం మందికి న్యాయం కల్పించడమే తమ ఉద్దేశమన్నారు. దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేది తెలుసుకునేందుకు సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన ఉద్దేశమని చెప్పారు. దేశభక్తులమని చెప్పుకునే వారికి సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణన గురించి భయమెందుకని ప్రశ్నించారు. 70 ఏళ్ల తర్వాత చేపట్టనున్న కీలకమైన సర్వే ఇదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి ప్రధానిలో ఆందోళన మొదలైందని చెప్పారు. 90 శాతం భారతీయులకు అన్యాయం జరిగిందని, దీన్ని సరిచేయాలని తాను చెప్పినప్పటి నుంచి ప్రధాని, బీజేపీ తనపై దాడి మొదలుపెట్టినట్టు చెప్పారు. కచ్చితంగా తమది (కాంగ్రెస్) రివల్యూషనరీ మేనిఫెస్టో అని రాహుల్ స్పష్టం చేశారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967